నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 19-5-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 251 | పేజీలు: 4 | వెల: రూ.1/-

నిబంధనలతో ట్యాక్సీలు, ఆటోలకు అనుమతి..

హైదరాబాద్, మే 18: పంజాబ్ రాష్ట్రం లాక్‌డౌన్ 4.0కు సంబంధించిన మార్గదర్శకాలను రిలీజ్ చేసింది. కరోనా వైరస్ నియంత్రణ చర్యలు పాటిస్తూనే .. ప్రజలకు కొన్ని వెసలుబాట్లు కల్పించింది. పంజాబ్‌లో షాపులను ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తెరవనున్నారు. కొన్ని నిబంధనల ప్రకారం.. ట్యాక్సీలు, ఆటోలకు అనుమతి ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగే ప్రైవేటు వాహనాలకు ఎటువంటి పాస్‌లు అవసరం లేదు. ప్రయాణికులు వారి వారి ఐడెంటీ కార్డులు తీసుకువెళ్తే బెటర్. విద్యాసంస్థల ఆఫీసు వర్క్, ఆన్‌లైన్ బోధన కోసం అవకాశం కల్పించారు. కొరియర్, పోస్టల్ సర్వీసులకు కూడా ఓకే చెప్పేశారు.

జమ్ముకశ్మీర్‌లో ఐదుగురు డాక్టర్లకు కరోనా

శ్రీనగర్,మే 18: జమ్ముకశ్మీర్లో కరోనా మహమ్మారి మరింత విస్తరిస్తున్నది. మొదట్లో పెద్దగా కేసులు నమోదు కానప్పటికీ క్రమంగా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. తాజాగా అక్కడి ఐదుగురు వైద్యులకు కరోనా మహమ్మారి సోకింది. వారిలో నలుగురు వైద్యులు కరోనా రోగులకు చికిత్స అందించిన వారు కూడా ఉన్నారని శ్రీనగర్ చెస్ట్ హాస్పిటల్ హెడ్ డాక్టర్ నవీద్ షా చెప్పారు. వారందరినీ ఐసోలేషన్ సెంటర్లో ఉంచి చికిత్స అందిస్తున్నామన్నారు. కాగా జమ్ముకశ్మీర్లో ఇప్పటివరకు 1183 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మరో 13 మంది మహమ్మారి బారినపడి మరణించారు.

ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన ఉద్ధవ్ ఠాక్రే

ముంబై,మే 18: మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం మధ్యాహ్నం మహారాష్ట్ర శాసనమండలి సెంట్రల్‌హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. మండలి ఛైర్మన్ ఆయనచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉద్ధవ్ ఠాక్రే సతీమణి రష్మీ, కుమారుడు ఆదిత్య ఠాక్రే కూడా హాజరయ్యారు. ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేయడంతో ఠాక్రే కుటుంబం నుంచి శాసనమండలిలో అడుగుపెట్టిన మొదటి వ్యక్తిగా, చట్టసభల్లో అడుగు పెట్టిన రెండో వ్యక్తిగా ఉద్ధవ్ ఠాక్రే నిలిచారు. ఇప్పటికే ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య ఠాక్రే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.

గుజరాత్‌లో మరోమారు వలస కార్మికుల ఆందోళన

పోలీసులపైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత

అహ్మదాబాద్,మే18(ఆర్ఎన్ఎ): గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో వలస కార్మికులు మరోమారు ఆందోళనకు దిగారు. తమను సొంతూర్లకు పంపాలని కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికుల ఆందోళనను అదుపు చేసేందుకు వచ్చిన పోలీసులపై వాళ్లు రాళ్లు రువ్వారు. పోలీసులకు చెందిన రెండు వాహనాలను ధ్వంసం చేశారు. కార్మికుల రాళ్ల దాడిలో ఇద్దరు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్ జోన్-1 డీసీపీ పర్విన్ మాల్ మాట్లాడుతూ.. వస్త్రాపూర్‌లో ఆందోళనను నియంత్రిస్తున్న క్రమంలో పోలీసులపై కార్మికులు రాళ్ల దాడి చేశారని తెలిపారు. అక్కడ నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి చెందిన కార్యాలయాన్ని కూడా కార్మికులు ధ్వంసం చేశారు. సుమారు 250 మంది కార్మికులు పోలీసులను రౌండప్ చేశారని, ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ పర్విన్ స్పష్టం చేశారు.

అతి తీవ్ర తుపానుగా ఉమ్ ఫున్.. ప్రధాని మోదీ సమీక్ష

న్యూఢిల్లీ, మే 18: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అతి తీవ్ర తుపాన్ ఉమ్ ఫున్ కొనసాగుతోంది. ప్రస్తుతం పారాదీప్‌కు దక్షిణంగా 780 కిలోమీటర్ల దూరంలో ఉమ్ ఫున్ కేంద్రీకృతమైంది. బెంగాల్‌లోని దిఘాకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ఉత్తర ఈశాన్య దిశగా 8 కిలోమీటర్ల వేగంతో ఉమ్ ఫున్ కదులుతోంది. ఈ క్రమంలో ఉమ్ ఫున్ మరింత బలపడి పెను తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నెల 20వ తేదీన సాయంత్రం తుపాను తీరం దాటే అవకాశం ఉంది. బెంగాల్ - బంగ్లాదేశ్ మధ్య హతియా దీవుల వద్ద తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటే వేళ గాలుల వేగం గంటకు 185 కిలోమీటర్ల వరకు ఉంటుందని అంచనా వేసింది వాతావరణ శాఖ. తుపాను ప్రభావంతో ఒడిశా, బెంగాల్, సిక్కింలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ప్రధాని మోదీ ఉన్నత స్థాయి సమీక్ష

ఉమ్ ఫున్ మరింత బలపడి పెను తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసిన క్రమంలో ఇవాళ సాయంత్రం 4 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. హోంశాఖ, ఎన్‌డీఎంఏ అధికారులతో మోదీ సమీక్షించనున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై మోదీ చర్చించనున్నారు.

నేటినుంచి పరిమిత సంఖ్యలో ఆర్టీసీ బస్సులు

ఆర్టీసీ అధికారులతో మంత్రి పువ్వాడ చర్చలు

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): తెలంగాణలో మంగళవారం నుంచి ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కనున్నాయి. కరోనా మహమ్మారి నేపథ్యంలో లాక్‌డౌన్ కారణంగా సుదీర్ఘ విరామం తర్వాత ఆర్టీసీ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే బస్సుల్లో 50శాతం ప్రయాణికులకు మాత్రమే అనుమతి ఉంటుంది. కంటైన్‌మెంట్ జోన్లు మినహా అన్ని జిల్లాలో ఆర్టీసీ సర్వీసులు నడిపేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే బస్సులను జేబీఎస్ వరకే అనుమతించనున్నారు. వరంగల్ వెళ్లే బస్సులు ఉప్పల్ నుంచి, నల్గొండ వెళ్లే బస్సులు ఎల్బీనగర్ నుంచి అలాగే మహబూబ్‌నగర్ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్ నుంచి ప్రయాణించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. అయితే ప్రస్తుతానికి అంతర్‌రాష్ట్ర సర్వీసులకు అనుమతి ఇవ్వలేదు. ఆర్టీసీ చార్జీలు పెంచే అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఇక ఆర్టీసీ కార్మికులు విధుల్లోకి రావాలంటే డిపోల్లో థర్మల్ స్క్రీన్ తప్పని చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని డిపోల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

పరిమిత రూట్లలో పరిమితంగా ఆర్టీసీ బస్సులునడపాలని ప్రభుత్వం చూస్తోంది. కేంద్ర సడలింపుల మేరకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ ఆర్టీసీ అధికారులతో సమావేశమయ్యారు. ఆర్టీసీ బస్సులు నడిపే విషయమై అధికారులతో మంత్రి చర్చించారు. సాయంత్రం కేబినెట్ భేటీ నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులు నడిపే విషయంపై సాయంత్రం సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగే కేబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరస్పర అంగీకారంతో వాహనాలు, బస్సులు తదితర ప్రజారవాణాకు కేంద్రం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. అంతర్‌రాష్ట్ర బస్సు సర్వీసులు, వాహనాల్ని నడిపే అంశంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలనే తుది నిర్ణయమని కేంద్రం ప్రకటించింది. ఇక ఇప్పటికే ముంబయి, పంజాబ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో బస్సు సర్వీసులను పునరుద్ధరించారు.

తెలంగాణలో అదుపులోనే కరోనా వైరస్

సీఎం కేసీఆర్ చర్యలు అద్భుతం

ఎర్రబెల్లికి ఫోన్ చేసి అభినందించిన కేంద్రమంత్రి

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడిలో తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందని కేంద్ర జలశక్తి అభియాన్ మంత్రి రతన్‌లాల్ కటారియా ప్రశంసించారు. తెలంగాణలో కరోనా వైరస్ అదుపులోనే ఉందన్న ఆయన.. సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యల వల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు. కేంద్ర జలశక్తి అభియాన్ మంత్రి రతన్ లాల్ కటారియా సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఫోన్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కరోనా వైరస్ స్థితిగతులు, తాజా పరిస్థితులు, వేసవిలో మంచినీటి సరఫరాపై ఆరా తీశారు. మంచినీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడటం లేదు అని కేంద్ర మంత్రికి ఎర్రబెల్లి తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా స్వచ్ఛమైన మంచినీరు ఇంటింటికీ అందిస్తున్నామని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ సీఎం కేసీఆర్ లాక్ డౌన్ విధించారని, పగలంతా పకడ్బందీగా లాక్ డౌన్ విధిస్తూనే, రాత్రిళ్ళు కర్ఫ్యూను అమలు చేస్తున్నామని చెప్పారు. దీంతో కరోనా కట్టడిలోకి వచ్చిందన్నారు. అయితే హైదరాబాద్ లోనే పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. గ్రామాల్లో, జిల్లాల్లో దాదాపు కేసులు లేవన్నారు. దీంతో హైదరాబాద్ లోని కొన్ని చోట్ల మాత్రమే రెడ్ జోన్లుగా ఏర్పాటు చేశామని, జిల్లాలు, గ్రామాల్లో ఆరెంజ్, గ్రీన్ జోన్లుగానే ఉన్నాయన్నారు. రెడ్ జోన్లలో కంటైన్మెంట్ ని కూడా నిర్వహిస్తున్నామని మంత్రి ఎర్రబెల్లి, కేంద్ర మంత్రి కటారియాకు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రతన్ లాల్ కటారియా మాట్లాడుతూ.. ఈ విషయాలు తాము కూడా విన్నామని, ఎప్పటికప్పుడు దేశ పరిస్థితిని తెలుసుకుంటున్నామని, అందులో భాగంగానే తెలంగాణ వివరాలు అడిగామని చెప్పారు. అలాగే, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంతో పాటు, కరోనా కట్టడిదలోనూ ముందే ఉండటం గొప్ప విషయమని, కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్‌ను అభినందించారు.

కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు ధన్యవాదాలు: బబితాపోగట్

న్యూఢిల్లీ, మే 18: కరోనా వ్యాప్తిని నియంత్రించేందుకు కేంద్రం నాలుగో విడత లాక్ డౌన్ విధించిన విషయం తెలిసిందే. అయితే లాక్ డౌన్ 4.0 కొనసాగుతున్న నేపథ్యంలో క్రీడాప్రాంగణాలు, స్టేడియాలకు మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. లాక్ డౌన్ తో ప్రాక్టీస్ కు దూరమైన క్రీడాకారులకు సడలింపు ఇవ్వడం పట్ల కేంద్రప్రభుత్వానికి, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు రెజ్లర్ బబితా పోగట్ ధన్యవాదాలు తెలిపారు. ఒలంపిక్స్ క్రీడల కోసం సన్నద్ధన్నమయే క్రీడాకారులకు ప్రాక్టీస్ కోసం అనుమతివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు.

ట్రంప్ హామీ మేరకు భారత్‌కు 200 వెంటిలేటర్లు

వాషజంగ్టన్,మే18(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విరాళం ప్రకటించిన మేరకు భారత్‌కు వెంటిలేటర్లు రానున్నాయి. అమెరికాకు చెందిన ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ ఏజెన్సీ.. భారత్‌కు 200 వెంటిలేటర్లు విరాళం ఇవ్వనున్నట్లు తెలిసింది. కోవిడ్19 మహమ్మారిని నియంత్రించే క్రమంలో అగ్రరాజ్యం అమెరికా మనకు సాయం చేస్తున్నది. రాబోయే నెల రోజుల్లో ఆ వెంటిలేటర్లు మనకు అందనున్నాయి. మే, జూన్ నెలల్లో.. రెండు దఫాల్లో వెంటిలేటర్లు రానున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. యూఎస్ ఎయిడ్ నిధుల కింద వెంటిలేటర్లు విరాళంగా ఇవ్వనున్నట్లు అమెరికా వెల్లడించింది. వాస్తవానికి అమెరికా అవసరాల కోసం వెంటిలేటర్లు తయారు చేశారు. ఇతర దేశాలు కూడా ఆ వెంటిలేటర్లు వాడుకునే విధంగా మారుస్తున్నారు. అయితే విరాళంలో భాగంగా కొన్నింటిని ఇండియాకు పంపిస్తున్నట్లు వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కేలీగ్ మెకన్నీ తెలిపారు. ఇండియాలో కరోనా వైరస్ పాజిటివ్ కేసుల సంఖ్య లక్షకు చేరువైంది.

కరోనాతో సహవాసం తప్పదు: ఎమ్మెల్యే

వరంగల్,మే18(ఆర్ఎన్ఎ): కరోనాతో సహజీవనం చేస్తూ జీవించే పరిస్థితులను ప్రజలు నిబంధనలతో అలవాటు చేసుకోవాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోరారు. పేదలకు ఆయన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడారు. లాక్‌డౌన్‌లో నిరుపేదలకు ఆకలి బాధలు లేకుండా చేసేందుకే నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. మలేరియా, టైఫా యిడ్ వంటి వాటితో సహజీవనం చేస్తున్నట్లే.. కరోనాతో కూడా సహజీవనం చేసే పరిస్థితులను అలవాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కట్టడిలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సఫలమైందన్నారు. కరోనా కట్టడితో పాటు, రైతులకు రైతు బంధు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలుచేస్తుందని రాజయ్య స్పష్టం చేశారు..

వలస కార్మికులకు సీపీ మహేశ్ భగవత్ అన్నదానం

యాదాద్రి భువనగిరి, ఛలో 18: కాలినడకన వెళ్తున్న 20 మంది వలస కార్మికులకు రాచకొండ సీపీ మహేశ్ భగవత్ అన్నదానం చేశారు. లాక్ డౌన్ తో రాష్ట్రంలో చిక్కుకున్న వలసకార్మికులు సొంతూళ్లకు వెళ్లేందుకు హరేకృష్ణ ఫౌండేషన్ తో సీపీ మహేశ్ భగవత్ బస్సు ఏర్పాటు చేయించారు.

చౌటుప్పల్ మీదుగా ఛత్తీస్ గఢ్ కు వెళ్తున్న కార్మికులకు మార్గమధ్యలో సీపీ మహేశ్ భగవత్ నిత్యవసర సరుకులు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం లాక్ డౌన్ కారణంగా వలస కార్మికులు అర్థాకలితో అలమటించకుండా రేషన్, ఇతర సరుకులు అందజేసిన విషయం తెలిసిందే.

మరో రెండు నెలలపాటు 144 సెక్షన్

ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఆదేశాలు

రాయ్‌పూర్,మే18(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణ చర్యల్లో భాగంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న 144 సెక్షన్‌ను మరో నెలల పాటు పొడిగిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని 28 జిల్లాలకు ఆ రాష్ట్ర హోంశాఖ నోటీసులు పంపింది. కరోనా వైరస్ వ్యాప్తి నివారణకే 144 సెక్షన్‌ను పొడిగించినట్లు అధికారులు పేర్కొన్నారు.ఇక మే 31వ తేదీ వరకు రెస్టారెంట్లు, హోటల్స్, బార్లు, క్లబ్‌లు మూసి ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్సులు, స్టేడియంలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మూసి ఉంటాయని స్పష్టం చేశారు. 144 సెక్షన్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోంశాఖ అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటి వరకు 92 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఆదివారం ఒక్కరోజే 25 కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

కేంద్రం ప్యాకేజీతో ఒరిగిందేమీ లేదు

19న దేశవ్యాప్త నిరసన చేపడతాం: సిపిఐ

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): ప్రధాని మోదీ ఏక పక్షంగా మాట్లాడుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. మోదీ ప్రకటించిన ప్యాకేజి మేడి పండు, అంకెల గారిడీ ప్యాకేజి అని మండిపడ్డారు.

సోమవారం ముక్దుమ్‌భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ లాక్‌డౌన్ తక్షణ బాధితులు వలస, సంఘిత కార్మికులకు కనీస సౌకర్యాలు లేవని విమర్శించారు. కోవిడ్‌తో సంబంధం లేని ఇస్రో, ఎయిర్ ఫోర్స్, అటవీ ప్రైవేటీకరణ చేసేస్తున్నారని...కోవిడ్ సంక్షోభం అడ్డం పెట్టుకుని ప్రేవైట్ వ్యవస్థలకు మోదీ ప్రభుత్వం లబ్ది చేకూరుస్తుందని ఆయన ఆరోపించారు. తక్షణం పదివేల రూపాయలు వలస కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోదీ, నిర్మలా సీతారామన్ ప్రజలను మోసం చేశారన్నారు. వలస కార్మికుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. మంగళవారం 19న వలస కార్మికుల కొరకు నిరసన కార్యక్రమం చేపడతామని... అవసరమైతే లాక్‌డౌన్‌ను బ్రేక్ చేస్తామని నారాయణ హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్యాకేజీ తీరుతెన్నులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్యాకేజీ చూస్తే మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. వలస కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మానవత్వం ఉందా అని ఆయన ప్రశ్నించారు. బొగ్గు గనులను ప్రేవేటు వ్యక్తులకు అప్పగించి పబ్బం గడుపుకోవలని చూస్తుందని విమర్శించారు. కార్పొరేట్ దిగ్గజాలకు దేశ సంపదను కట్టబెట్టాలని ఈ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా రేపు దేశవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసన తెలుపుతామని.... 20న సింగరేణి ప్రైవేటీకరణపై నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు చాడ వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

కేరళలోనూ తెరుచుకోనున్న మద్యం షాపులు

ఇప్పటికే రూ. 2,200 కోట్ల నష్టం వచ్చినట్లు వెల్లడి

తిరువనంతపురం,మే18(ఆర్ఎన్ఎ): కేరళలోని మందు ప్రియులకు భారీ ఊరట లభించింది. ఇంతకాలం మూసేసిన మద్యం షాపులు తెరుచుకోనున్నాయి. ఈ నెల 20వ తేదీ నుంచి వైన్ షాపులను తెరిచేందుకు అనుమతి ఇస్తున్నట్లు కేరళ ప్రభుత్వం ప్రకటించింది. క్షౌరశాలలకు కూడా అనుమతి ఇచ్చింది. కానీ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు బ్యూటీ పార్లర్లకు అనుమతి లేదని కూడా స్పష్టం చేసింది. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. లాక్‌డౌన్ సడలింపులపై కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలపై ఈ సమావేశంలో చర్చించారు. పాఠశాల, కాలేజీ విద్యార్థులకు నిర్వహించాల్సిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇంటర్ జిల్లాల్లో పర్యటించేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. లాక్‌డౌన్ కాలంలో మద్యం షాపులకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల రూ. 2,200 కోట్ల నష్టం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఆ నాలుగు రాష్ట్రాల వారికి నో పర్మిషన్

-కర్నాటక సర్కార్ నిర్ణయం

బెంగళూరు,మే18(ఆర్ఎన్ఎ): వివిధ రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు ఎక్కువగా ఉన్నందున ఆయా రాష్ట్రాల వారిని అనుమతించరాదని కర్నాటక సర్కార్ నిర్ణయించింది. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కేరళకు చెందిన ప్రజలు తమ రాష్ట్రంలోకి రావడానికి వీల్లేదని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో కరోనా కేసులు అత్యధికంగా ఈ రాష్ట్రాల్లోనే నమోదవుతున్నాయి. రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తిని నిలువరించడానికి ముఖ్యమంత్రి బీఎస్ యెడియూరప్ప ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 31 వరకు ఇది అమల్లో ఉంటుందని ప్రకటించింది. కర్ణాటకలో ఈ నెలాఖరు వరకు ప్రతి ఆదివారం పూర్తిస్థాయిలో లాక్‌డౌన్ అమల్లో ఉంటుందని, నిత్యావసరాలకు మాత్రమే అనుమతి ఉంటుంది వెల్లడించింది. రాష్ట్రంలో తాజా ప్రజా రవాణా వ్యవస్థకు ప్రభుత్వం అనుమతించింది. కంటైన్‌మెంట్ జోన్లలో లాక్‌డౌన్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తామన్నారు. ఇతర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు అనుమతించబడుతాయన్నారు. ఆదివారం రోజు రాష్ట్రం మొత్తం లాక్‌డౌన్ అమల్లో ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. హోం క్వారంటైన్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. అన్ని దుకాణాలు తెరుస్తామని సీఎం చెప్పారు. రాష్ట్ర పరిధిలో అన్ని రైళ్లు నడుస్తాయని సీఎం యెడియూరప్ప పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1,100 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ వల్ల రాష్ట్రంలో 30 మంది మరణించారు. గత 24 గంటల్లో కొత్తగా 84 కరోనా కేసులు నమోదయ్యాయి.

ఓయూ లా ఫలితాలు విడుదల

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎల్ఎల్‌బీ ఐదో సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు ఫలితాల వివరాలను విడుదల చేసినట్లు ఓయూ అధికారులు వెల్లడించారు. ఎల్ఎల్ఎం, ఎల్ఎల్‌బీ మూడేళ్ల డిగ్రీ కోర్సు, ఎల్ఎల్‌బీ హానర్స్, బీఏ ఎల్ఎల్‌బీ ఐదేళ్ల డిగ్రీ కోర్సు, బీబీఏ ఎల్ఎల్‌బీ ఐదేళ్ల డిగ్రీ కోర్సుల ఫలితాలతో పాటు బీకామ్ ఎల్ఎల్‌బీ ఐదేళ్ల డిగ్రీ కోర్సుల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపింది.

చరిత్రలో నేటినిజం

తం॥ కాలమ్మున కెడుకు సంబంధి
ఫాలమ్మున కన్నుగల్గి పరమ శత్రువుగా
గ్రుచుచు... క్షణంబంబాడ
లేలగ సుఖమంచెదను గిరీశ కర్ణాటన్ ॥

(మే 19 గిరీష్ కర్నాడ్ జననం)

-రాధశ్రీ

సెల్: 9494481210

ఆర్థిక ఉద్దీపన మౌలిక భావన...

నేటినిజం
మంగళవారం 19-5-2020

ఆర్థిక వ్యవస్థలపై కరోనా వైరస్ దీర్ఘకాలిక ప్రభావానికి సంబంధించి అనేక అనిశ్చిత ప్రభావాలను ఎదుర్కోవలిసివున్నది. వైరస్ వ్యాప్తిని అరికట్టగల వ్యాక్సీన్‌ను శాస్త్రవేత్తలు శీఘ్రగతిన కనిపెట్టగలరా, లేదా అనేది మొదటి అనిశ్చితి. ఆసన్నమయిన వేసవి కాలంలో ఈ విషక్రిమి హరించుకు పోతుందా లేక రాబోయే శీతాకాలంలో మళ్ళీ అది విజృంభిస్తుందా? అనేది రెండో అనిశ్చితి. వైరస్‌కు బలికాకుండా సామాన్య మానవుడు స్వీయ రక్షణను అభివృద్ధి పరచుకోగలుగుతాడా లేక అది తన వినాశనకాండను కొనసాగిస్తూనే వుంటుందా? అనేది మూడో అనిశ్చితి. . ఆర్థిక వ్యవస్థ కొంతకాలం మాంద్యంలోకి దిగజారిపోయి, ఆ తరువాత సత్వరమే పూర్వ స్థాయికి చేరడాన్ని మొదటి అనిశ్చితి సూచిస్తుంది. అలాకాక ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం అసాధ్యమైపోయి చెప్పుకోదగిన కాలం పాటు అంతకంతకూ దిగజారిపోయే పరిస్థితి కొనసాగడాన్ని రెండవ అనిశ్చితి సూచిస్తుంది. దూరదృష్టితో ఆలోచించే వివేకవంతులమై రాబోయే పరిస్థితులకు సంసిద్ధమవ్వాలి అనేది మూడో అనిశ్చిత సూచిస్తుంది. ఎందుకంటే కరోనా మహమ్మారి చాలా కాలం పాటు ఆర్థిక కార్యకలాపాలకు తీవ్ర అవరోధంగా కొనసాగనున్నది. ముంచుకొస్తోన్న ఈ ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొనేందుకు భారత్, అమెరికా, కొన్ని యూరోపియన్ దేశాల ప్రభుత్వాలు ఆర్థిక ఉద్దీపన పథకాలను ప్రకటించాయి. ప్రభుత్వం భారీ రుణం తీసుకొని, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునేందుకు మదుపు చేయడమనేది ఆర్థిక ఉద్దీపన మౌలిక భావన.

అయితే ప్రస్తుత ఆర్థిక ఉద్దీపన అదనంగా ఎలాంటి ఆదాయాన్ని సమకూర్చదు. లాక్‌డౌన్ మూలంగా కోల్పోయిన ఆదాయ నష్టానికి పరిహారం మాత్రమే మాత్రమే సమకూర్చగలుగుతుంది. లాక్‌డౌన్ మూలంగా ప్రస్తుతం పడుతున్న ఆర్థిక భారాన్ని భవిష్యత్తుకు మార్చడం మాత్రమే ఈ ఆర్థిక ఉద్దీపనలు చేయగలుగుతాయి. అవి ఎలాంటి అదనపు ఆదాయాలను సమకూర్చవు. ద్రవ్య విధానానికి కూడా ఇటువంటి పరిమితులే వున్నాయి. కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తాయి. వ్యాపార సంస్థలు పెద్ద ఎత్తున రుణాలు తీసుకుని మదుపు చేస్తాయని, అలాగే వినియోగదారులు అప్పు తీసుకుని వినియోగిస్తారనే భావనతోనే వడ్డీరేట్లను తగ్గిస్తారు. అయితే వ్యాపార సంస్థలు రుణాలు తీసుకుని మదుపు చేసేందుకు సుముఖంగా లేవు. ఎందుకని? మార్కెట్‌లో డిమాండ్ లేక పోవడమే. అలాగే వినియోగదారులు రుణాలు తీసుకోవడానికి సిద్ధంగా లేరు. ఎందుకని? రాబోయే రోజుల్లో తమకు ఉద్యోగ భద్రత లేదనే భయం వెంటాడుతున్నప్పుడు ఎవరైనలా విలాస జీవితానికి ఎలా ఆరాటపడతారు? మరి మార్గాంతరమేమిటి? ఆర్థిక వ్యవస్థను, అంతర్ సంబంధాలు తక్కువగా వుండే రీతిలో, చిన్న విభాగాలుగా విభజించాలి. వ్యక్తికి వ్యక్తికి మధ్య సంపర్కం ద్వారానే కరోనా వైరస్ వ్యాపిస్తుందన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. ఇటువంటి సంబంధాలు, విదేశీ ప్రయాణాలు, వాణిజ్యం, మదుపుల మూలంగా విభిన్న ప్రాంతాలకు చెందిన వారి మధ్య నెలకొంటున్నాయి. మనదేశంలో కరోనా బారిన పడిన వారిలో అత్యధికులు విదేశాలలో నిర్దిష్ట ప్రాజెక్టులలో పని చేస్తున్నవారు లేదా విభిన్న దేశాలలో విద్యాభ్యాసం చేస్తున్నవారే కావడం గమనార్హం.

మరోమారు పెట్రో ధరలు పెరగనున్నాయా?

-వాహనదారుల్లో మొదలైన ఆందోళన

న్యూఢిల్లీ,మే18(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ వాడకం భారీగా తగ్గింది. దీంతో పాటు పెట్రోలియం ఉత్పత్తులు ఎక్కువగా చేస్తూ ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్న అరబ్ దేశాల్లో కూడా పెట్రోలియం నిల్వలు భారీగా పెరిగిపోయాయి. దీంతో ప్రపంచ మార్కెట్‌లో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు భారీగా పడిపోయాయి. అయినా మనదేశంలోమాత్రం పెట్రోల్ ధరలు తగ్గడం బదులు పెరిగాయి. ఇప్పటికే ధరలు పెంచిన కేంద్రం మరోమారు పెంచుతుందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిల్వలు తగ్గించుకునేందుకు కొన్ని అరబ్ దేశాలు తమ వద్ద ఉన్న పెట్రోలియం నిల్వలను ఉచితంగా తీసుకువెళ్ళమని వివిధ దేవాలను కోరాయి. అనేక దేశాలు ఇప్పటికే వాటి వద్ద ఉన్న పెట్రోలియం స్టాక్ చేసుకునేందుకు ఉన్న సదుపాయాలన్నీ నిండిపోయాయి. కొత్తగా నిల్వ చేసేందుకు కావాల్సిన సదుపాయాలు ఇప్పటికిప్పుడు కొద్దిరోజుల కోసం ఏర్పాటు చేసుకునేందుకు కూడా ఇష్టపడడం లేదు. అదే సమయంలో పెట్రోలియం ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో నిల్వ చేసేందుకు ఉన్న సదుపాయాలు కూడా ప్రస్తుతం లేదు. దీంతో పాటు ఇప్పటికే నిల్వ ఉన్న భారీ ట్యంకర్లకు రెంటు ఇచ్చుకోలేక ఉత్పత్తిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో తమ వద్ద ఉన్న స్టాకును ఎలాగైనా వదిలించుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. ఇంత పరిస్థితి ఉన్నా మన దేశంలో మాత్రం పెట్రో ధరల్లో పెద్ద తేడా లేదు. లాక్‌డౌన్ పూర్తయిన తరువాత సహజంగానే ప్రపంచ వ్యాప్తంగా ధరలు పెరుగుతాయనే అంచనాలున్నాయి. దీంతో ఇప్పుడే మన దగ్గర ఇలా ఉంటే ఇక లాక్‌డౌన్ ముగిసాక రేట్లు ఎంతలా పెరుగుతాయో అని పలువురు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మన దగ్గర పెట్రోల్ ధర లీటరుకు రూ.73.97 ఉండగా డీజిల్ ధర లీటరుకు రూ.67.82 గా ఉంది. ఇటీవల ధరలను కేంద్రం భారీగా పెంచింది. మరోమారు పెంచుతుందన్న భయం కలుగుతోంది.

ఉపాధి కూలీలతో కాలువల మరమ్మత్తులు

-త్వరగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు

కరీంనగర్,మే18(నేటినిజం ప్రతినిది): ఎస్సారెస్పీ కాలువలకు పూర్వవైభవం రానుంది. కాలువల్లో నీరు ఉరకలెత్తి చివరి ఆయకట్టు భూములను సైతం ముద్దాడేలా ఆధునీకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. ఉపాధి హామీ కింద మరమ్మతులు చేపట్టి అటు కాలువలను తీర్చిదిద్దడంతోపాటు కూలీలకు చేతినిండా పనికల్పించాలనే బహుళ ప్రయోజనాలతో ఈ నిర్ణయం తీసుకోగా, మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద ధర్మపురి నియోజకవర్గంలోనే పనులు చేయనున్నారు. ఆరు మండలాల పరిధిలో 500 కిలోమీటర్ల పొడువున ఉన్న మెయిన్, మైనర్, సబ్ మైనర్ కాలువలను తీర్చిదిద్దబోతున్నారు. ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని ఎస్సారెస్పీ కాలువలైన మెయిన్ కెనాల్, మైనర్ కెనాల్ కాలువలతో పాటు రోళ్ల వాగు, బోలిచెరువు డిస్ట్రిబ్యూటరీలు, తదితర కాలువల మరమ్మతులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా కాలువల్లో ఏర్పడ్డ బుంగలు, పూడికతీత, పెరిగిన ముళ్ల పొదలు, రాళ్ల తొలగింపు పనులు చేపట్టనున్నారు. నేటి నుం చి పదిహేను రోజుల పాటు పనులు కొనసాగనుండగా, వెల్గటూరు, ధర్మారం మండలాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ పనులను ప్రారంభించనున్నారు.

కాలువ మరమ్మతులకు సంబంధించి ఎస్సారెస్పీ అధికారులు, ఉపాధిహామీ సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు సైతం భాగస్వాములవ్వాలని మంత్రి ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశర సైతం చేశారు. ఆయా గ్రామ శివారుల్లో జరిగే పనుల్లో గ్రామ ప్రజాప్రతినిధులతో పాటు టీఆర్ఎస్ నేతలూ పాలు పంచుకోవాలని సూచించారు.

పారాదీప్‌కు 780కిమీ దూరంలో తుపాన్ కేంద్రీకృతం

-అప్రమత్తం అయిన అధికారులు

న్యూఢిల్లీ,మే18(ఆర్ఎన్ఎ): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అతి తీవ్ర తుపాన్ ఉమ్ పున్ కొనసాగుతోంది. ప్రస్తుతం పారాదీప్‌కు దక్షిణంగా 780 కిలోమీటర్ల దూరంలో ఉమ్ పున్ కేంద్రీకృతమైంది. బెంగాల్‌లోని దిఘాకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ఉత్తర ఈశాన్య దిశగా 8 కిలోమీటర్ల వేగంతో ఉమ్ పున్ కదులుతోంది. ఈ క్రమంలో ఉమ్ పున్ మరింత బలపడి పెను తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నెల 20వ తేదీన సాయంత్రం తుపాను తీరం దాటే అవకాశం ఉంది. బెంగాల్ - బంగ్లాదేశ్ మధ్య హతియా దీవుల వద్ద తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటే వేళ గాలుల వేగం గంటకు 185 కిలోమీటర్ల వరకు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను ప్రభావంతో ఒడిశా, బెంగాల్, సిక్కింలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉమ్ పున్ మరింత బలపడి పెను తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసిన క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. హోంశాఖ, ఎన్‌డీఎంఏ అధికారులతో మోదీ సమీక్షించనున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై మోదీ చర్చించనున్నారు.

ముంబై నుంచి వలస కార్మికుల్లో ఏడుగురికి పాజిటివ్

మంచిర్యాల,మే18(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ మంచిర్యాల జిల్లాను కలవర పెడుతోంది. ముంబయి నుంచి సొంతూర్లకు తిరిగి వచ్చిన ఏడుగురు వ్యక్తులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు జిల్లా కొవిడ్-19 నోడల్ ఆఫీసర్ బాలాజీ మీడియాకు వెల్లడించారు. కరోనా వైరస్ సోకిన వారిలో దండెపల్లి, జన్నారం, లక్సెట్టిపేట, బెల్లంపల్లికి చెందిన వారున్నారు. వీరందరిని అధికారులు గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు . కొద్ది రోజుల క్రితమే వీరు ముంబయి నుంచి సొంతూర్లకు తిరిగొచ్చినట్లు అధికారులు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మొత్తం 18 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 17 మంది వలస కార్మికులే అని గుర్తించారు.

రైతులకు నాలుగు బస్తాల వేరుశనగ ఇవ్వాలి: ఎమ్మెల్యే

అనంతపురం,మే18(ఆర్ఎన్ఎ): జిల్లాలోని ఉరవకొండ మండలం చిన్న మూస్టురులో వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రైతులందరికీ వేరుశనగ విత్తనాలు నాలుగు బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు మూడు బస్తాలు ఇవ్వడం సరికాదన్నారు. అయితే కొంత మంది రైతులకు ఓటిపి రావడం లేదని వ్యవసాయ అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకెళ్లగా....రైతులందరికీ వేరుశెనగ విత్తన బస్తాలను అందించాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే పయ్యావుల సూచించారు.

చిచ్చురేపుతున్న పోతిరెడ్డిపాడు

హైదరాబాద్, మే18(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన అనేక అంశాల్లో పోతిరెడ్డిపాడు నిర్మించడం కూడా ఓ అంశంగా నిలిచింది. తెలంగాణ నీటిని దొంగతనంగా తరలించుకుపోతున్నారంటూ ఆనాడు ఉద్యమ సమయంలో కెసిఆర్ దీనిని ప్రధానాంశం చేశారు. తాజాగా పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచాలని ఎపి సిఎం జగన్ నిర్ణయించిన దరిమిలా మరోమారు చిచ్చురేగుతోంది. నిజానికి ఉన్న జలాలలను సద్వినియోగం చేసుకోవడం,గోదావరిలో మిగులు జలాలలను కృష్ణాకు తరలించడం వంటివి సిఎం కెసిఆర్ జగన్‌తో ప్రతిపాదించారు. అలాగే సీమ కరువును పారదోలి రతనాలసీమగా మారుద్దామన్న సంకల్పాన్ని ప్రకటించారు. ఈదశలో సిఎం వైఎస్ జగన్ పోతిరెడ్డి పాడు ఎత్తు పెంపు అంశాన్ఇన ప్రస్తావించడం లేదా మిగులు జలాలు సముద్రంలో వృధాగా పోకుండా చేసే అంశంపై చర్చించి ఉంటే ఇప్పుడు సమస్య వచ్చి ఉండేది కాదు. ఇకపోతే మిగులు జలాలలను,ఎపికి దక్కిన వాటాను మాత్రమే వినియోగించుకుంటున్నామని ఎపి వాదిస్తోంది. ఇందులో పెద్దగా తమ తప్పేమీ లేదని చెబుతోంది. ఈ దశలో చర్చల ద్వారా సమస్య పరిష్కారం చేసుకునే అవకాశం ఉండగా సమస్యను రాజేయడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయాలి. నిజానికి సముద్రంలో కలసిపోతున్న కృష్ణా జలాలలను వాడుకుంటే ఎవరికీ ఇబ్బంది లేదు. అయితే దానికీ ఓ లెక్కుండాలి. కానీ అలా జరగక పోవడం తోనే మరోమారు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చు పెట్టినవారు అవుతున్నారు. ఇకపోతే తెలంగాణకు చెందిన పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాసగౌడ్ ఇక్కడి ప్రతిపక్షలను విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయి. కొతికి కొబ్బరిచిప్ప దొరికినట్లు అన్న విమర్శలు చేయడం హుందాగా లేవు. మరి తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ లేవనెత్తిన అంశం కూడా ఇలాగే ఉందా అన్నది మంత్రి ఆలోచన చేయాలి. నిజానికి శ్రీశైలం ద్వారా గతేదాది మాత్రమే నీరు వృధాగా సముద్రంలో కలసింది. విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద మాత్రమే నీరు వృధాగా పోతున్నది. ఏటా శ్రీశైలానికి వరదలు వస్తున్న దాఖలాలు లేవు. ఓ ఐదారేళ్లకు మాత్రమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద వచ్చినప్పుడు మాత్రమే పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తరలించడం సాధ్యం అవుతున్నదని అధికారులు చెబుతున్నారు. దీని ప్రకారం చూస్తే ఏడాదిలో పది రోజులకు మించి శ్రీశైలానికి వరద వచ్చిన దాఖలాలు లేవు. అంతేకాదు ఎన్ని నీళ్లు తరలించినా నిల్వ చేసుకోగల సామర్థ్యం ఇప్పుడు రాయలసీమలో నిర్మితమైన జలాశయాలకు లేదంటున్నారు. అందుకే పోతిరెడ్డిపాడు ఎత్తును పెంచడం, ఎక్కువ క్యూసెక్కుడుల వాడుకునే ప్రయత్నం చేయడం జరుగుతోంది. మొత్తం 70 టీఎంసీలకు గాను ప్రస్తుతం 37 టీఎంసీలకు మించి నింపుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో జలాశయాల సామర్థ్యాన్ని పెంచుకోకుండా పోతిరెడ్డిపాడు కాల్వల సామర్థ్యాన్ని పెంచినంత మాత్రాన ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. అయితే జగన్ తెలివిగా జారీ చేసిన 203 జీవోపై రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపజేశారు.

కరువు కాటకాలతో అల్లాడిపోతున్న రాయలసీమ ప్రజల్లో భావోద్వేగాలు పెంపొందించి రాజకీయ ప్రయోజనం పొందడం ఆ ప్రాంత నాయకు లకు అలవాటే. కర్నూలులో హైకోర్టు కావాలని హడావుడి చేశారు. సరే అయితే హైకోర్టు పెడతామని, కర్నూలును జ్యుడీషియల్ రాజధానిగా చేస్తాననీ జగన్ ప్రకటించారు. ఆ ప్రకటనతో రాయలసీమ అంతా అభివృద్ధి చెందినట్టేనని ప్రజలు సంతృప్తి పడిపోయారు. ఇకపోతే గోదావరి, కృష్ణా మిగులు జలాలను ఉపయోగించుకోవాలన్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కుదరిన అవగాహనతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. రాయలసీమను సస్యశ్యామలం చేయడం కోసం బృహత్తర ప్రణాళికలు అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. వృథాగా పోతున్న గోదావరి జలాలను ఇరు రాష్ట్రాలు ఉపయోగించ దానికై ఉమ్మడి ప్రాజెక్టు చేపట్టబోతున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పట్లో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కేసీఆర్ ఆతిథ్యం స్వీకరించి నీళ్ల వినియోగంపై చర్చలు జరిపారు. ఉభయ రాష్ట్రాల అధికారుల బృందాలు కూడా పలు దఫాలు చర్చలు జరిపాయి. కేసీఆర్ కూడా విజయవాడ వచ్చి జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. ఇంతగా నీటి వినియోగంపై ఇరు రాష్ట్రాల మధ్య అవగాహన కుదరిన తరవాత ఇప్పుడు చడీప్పుడు లేకుండా, కెసిఆర్‌కు తెలియకుండా 203 జీవో ఎందుకు జారీ చేశారన్నదే ప్రశ్న. జగన్ రాజకీయంగా పైచేయి సాధించడానికి చేశారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి ప్రాజెక్ట్ వ్యవహారం పక్కకు పోయి పోతిరెడ్డిపాడు వ్యవహారం ముందుకు వచ్చింది. జగన్మోహన్‌రెడ్డి తనదైన శైలిలో పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచుతూ జీవో జారీ చేయడంతో ఇప్పుడు మళ్లీ నీళ్ల రాజకీయాలు ముందుకు వచ్చాయి.

పోతిరెడ్డిపాడు వ్యవహారం ఇప్పుడు ఉభయ రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారడంతో పాటు రాజకీయ వివాదానికి దారితీసింది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీవోలో పేర్కొన్నట్టుగా పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న ఆందోళనలు మొదలయ్యాయి. ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సుమారు 6,800 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన పోతిరెడ్డిపాడు విస్తరణ పథకం మొదలుకాకముందే వివాదంలో చిక్కుకుంది. తెలంగాణ ఎడారి అవుతుందని మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు చుక్కనీరు కూడా రాదన్న ఆందోళనలు మొదలయ్యాయి. మొత్తంగా ఇప్పుడు ప్రజల్లో అనవసర ఆందోళనలు వచ్చాయి. వీటిని ఇరు రాష్ట్రాల సిఎంలు ఎలా పరిష్కరిస్తారో చూడాలి. ప్రజల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకుండా వ్యవహరించాలి.

ఇంతకన్నా పర్యావరణ విధ్వంసం మరోటి ఉంటుందా?

ప్రజలకు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తప్పవు

పర్యావరణవేత్తల హెచ్చరిక

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): భోపాల్ గ్యాస్ దుర్ఘటన దుష్పరిణామాలు అక్కడి ప్రజలు ఇప్పటికీ అనుభవిస్తున్నారని, ఎల్‌జీ పాలిమర్స్ సంఘటన ప్రభావం కూడా విశాఖవాసులపై దీర్ఘకాలం ఉంటుందని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇప్పుడిప్పుడే దాని ప్రభావం పోదన్నారు. దీర్ఘకాలిక ప్రభావంచూపుతుందన్నారు. అక్కడి మంచినీరు, పంటలు, పశువులతో పాటు మానవులపైనా ప్రభావం ఉంటుందన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నా ఎప్పుడో ఒకప్పుడు ఈ ఘటన జరిగేదే అని అన్నారు. విశాఖ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించి, ప్రజల ప్రాణాలు, అనారోగ్య సమస్యలకు కారణమైన ఎల్‌జీ సంస్థపై చర్యలు తీసుకుని, దీర్ఘకాలిక నష్టాలను రాబట్టాల్సి ఉందన్నారు. అక్కడి ప్రజలకు నిరంతరాయంగా ఆరోగ్య సమస్యలకు బాధ్యుడిని చేయాలన్నారు. ఆ సంస్థ తప్పిదానికి ఎల్జీ కంపెనీ నుంచే నష్టపరిహారం రాబట్టాలన్నారు. పరిహారం ఇవ్వకుంటే ఎల్‌జీ సంస్థకు చెందిన ఉత్పత్తులను భారత్‌లో నిషేధించాలన్నారు. విశాఖ గ్యాస్ లీక్ ఘటన చిన్నదేమీ కాదన్నారు. విశాఖపట్నంలోని గోపాలపట్నంలో ఎల్‌జి పాలిమర్స్ విష వాయువులకు 12 మంది నిండు జీవితాలు నేలకొరిగాయి. వందలాది మంది ఆసుపత్రుల పాలయ్యారు. పశుపక్ష్యాదులు మూగ రోదనతో ప్రాణాలొదిలాయి. పచ్చని చెట్లు మాడి పోయాయి. ఇంతకంటే పర్యావరణ విధ్వసముంటుందా? అని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అన్నారు. దీర్ఘకాలంలో పరిసర ప్రాంతాల్లో ఇంకెంతటి ప్రభావం చూపుతుందో తెలియదన్నారు. విశాఖ నగరాన్ని విషాద నగరంగా మార్చేసిన బహుళ జాతి కంపెనీ ఎల్‌జి యాజమాన్యం పరిహారం చెల్లించేలా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. నిజానికి ఇలాంటి కంపెనీలను మూసేయడమే మంచిదన్నారు.

ఇంతటి పర్యావరణ విధ్వంసం సృష్టించిన తరవాత అత్యున్నత పరిరక్షణ ప్రమాణాలను పాటించామని ఆ సంస్థ చెబితే నమ్మగలమా అని అన్నారు. ప్రజల మానప్రాణాలూ, కార్మికుల కష్టసుఖాలు, హక్కులు వాటికి లెక్కలేదు. పర్యావరణం సంగతి అసలు పట్టదు. పెట్టుబడి విత్తుల్లోనే ప్రజల ప్రాణాలను తోడేసే విషం దాగుంటుంది అనడానికి ఎల్‌జి ఉదంతం ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఇంత యథేచ్ఛగా ఎల్‌జి ఉల్లంఘనలకు పాల్పడుతున్నా, భద్రతా ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తున్నా గతంలో ఉన్న ప్రభుత్వాలు కానీ, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కానీ నోరు మెదపలేదన్నారు. 1984 నాటి భోపాల్ విషవాయు దుర్ఘటన అనంతరం 1989లో రూపొందించిన ప్రమాదకర రసాయనాల తయారీ, నిల్వ, దిగుమతి నిబంధనావళిలో చేర్చిన జాబితాలో స్టైరీన్ కూడా ఉంది. స్టైరీన్‌ను హ్యాండిల్ చేయడానికి కఠిన నిబంధనలు పాటించాలి. స్టైరీన్ అనేది అత్యంత ప్రమాదకరమైనదని అటు కంపెనీకి , ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తెలుసు. అది అస్థిరత్వమైన రసాయనమని, కాస్త ఏమరుపాటు ప్రదర్శించినా ఘోర విపత్తు సంభవిస్తుందనీ తెలుసు. ఇంత తెలిసినా ఫ్యాక్టరీ పునఃప్రారంభం సమయంలో సైరన్ మోగించడం వంటి అత్యంత ప్రాథమిక చర్యలను కూడా పాటించలేదంటే ఎంతటి నిర్లక్ష్యంతో యాజమాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి విషకూట రసాయనాల పరిశ్రమలను, యురేనియం క్షేత్రాల ఏర్పాటును అభివృద్ధి, ఉపాధి పేరుతో సమర్థించుకునే పాలకులు ఇకనైనా కళ్లు తెరవాలన్నారు.

కాలెక్టరేట్ లో ప్లకార్డులతో ధర్నా నిర్వహించిన జర్నలిస్ట్ నాయకులు.

-ధర్నా కార్యక్రమంలో మాట్లాడిన టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్.

సంగారెడ్డి మే 18 (నేటినిజం ప్రతినిధి) కరోనా వైరస్ నివారణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న లాక్ డౌన్ వల్ల మీడియా రంగం తీవ్రమైన సంక్షోభంలో పడిందని, మీడియా రంగాన్ని ఆదుకోవాలని టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉద్యోగ ఉపాధి కోల్పోయి లాక్ డౌన్లో ప్రత్యన్మయం లేక ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్నారు. జర్నలిస్టులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రతి జర్నలిస్టు ప్రభుత్వం మీడియా అకాడమీ ద్వారా నెలకు రూ 10 వేల చొప్పున చెల్లించాలని ఆయన కోరారు. కరోనా వైరస్ నియంత్రణలో భాగస్వాములవుతున్నారని, జర్నలిస్టులకు 25 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించాలన్నారు. అలాగే జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిత్యావసర సరుకులు మాస్కులు టైలర్ పంపిణీ చేయాలని వారికి అందరికీ పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఆలాగే మీడియా సంస్థలో జర్నలిస్టులు అక్రమ తొలగింపులను నియంత్రించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా, మండల కేంద్రాలలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు హెల్త్కార్డులు ఇవ్వాలని, అన్ని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మీడియా అకాడమీ ద్వారా చనిపోయిన జవాన్ల కుటుంబాలకు ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.ఐదు లక్షల పెంచాలన్నారు. అలాగే పదవి విరమణ పొందిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు.

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అంతకు ముందు టీడబ్ల్యూజేఫ్ జిల్లా నాయకులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కు కలిసి వినతి పత్రాన్ని సమర్పించి తమ డిమాండ్లను తెలియజేయడం జరిగింది. అందుకు స్పందించిన మంత్రి హరీష్ రావు జర్నలిస్టులకు న్యాయం చేస్తామని, తమ ప్రభుత్వ ఆలోచనలో ఉందని సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర నాయకులు రవి కొండల్ జిల్లా కోశాధికారి ఎం. అశోక్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు పాండు, జిల్లా నాయకులు రాజు, దేవదాసు, దండు ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

ప్యాకేజీ పేరుతో ప్రజలకు మోసం

-కాంగ్రెస్,లెఫ్ట్ మరోమారు విమర్శ

న్యూఢిల్లీ,మే18(ఆర్ఎన్ఎ): కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ అంతా బూటకమని, రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీ అని, జీడీపీలో 10శాతం అని అబద్దాలు చెబుతూ కేంద్రం ప్రజలను మోసం చేస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. ఈ ప్యాకేజీ నికరంగా రూ. 3.22 లక్షల కోట్లు మాత్రమేనని, అది జీడీపీలో 1.6 వాతం మాత్రమేనని పేర్కొంది. ప్రధాని మోదీ అవాస్తవాలు చెప్పడం మాని తామేం చేయగలరో స్పష్టంగా చెప్పాలని ఆ పార్టీ ప్రతినిధి ఆనంద్ శర్మ డిమాండ్ చేశారు. ప్యాకేజీపై చర్చకు సిద్ధమా అని ఆర్

సిఎం జగన్ రైతుల పక్షపాతి

గ్రామస్థాయిలో విత్తన పంపిణీ చారిత్రాత్మకం

చంద్రబాబు విమర్శలపై మంత్రి మండిపాటు

అనంతపురం,మే18(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని మంత్రి శంకర్ నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో విత్తనాల పంపిణీ చారిత్రాత్మకమన్నారు. రైతులకు 40 శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ చేస్తుంటే టిడిపి అధినేత చంద్రబాబు సీఎం జగన్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా చంద్రబాబు నీచ రాజకీయాలు మానుకోవాలని మంత్రి విమర్శించారు. ఇక ఎమ్మెల్యే జొన్నగడ్డ పద్మావతి మాట్లాడుతూ... సీఎం జగన్ రైతులకు అండగా నిలిచారన్నారు. రైతు భరోసా కింద? ప్రతి రైతుకు రూ. 13500 రూపాయల సాయం అందించామని పేర్కొన్నారు. గ్రామాల్లో వేరుశనగ విత్తనాల పంపిణీ అభినందనీయమని, టీడీపీ పాలనలో విత్తనాల కోసం రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. టీడీనీ పాలనలో రూతులు విత్తనాల కోసం క్యూలో నిలబడి చనిపోయినా చంద్రబాబు పట్టించుకోలేదు మండిపడ్డారు. ఇక సీఎం వైఎస్ జగన్ రైతు కష్టాలు తీర్చారని ఎమ్మెల్యే అన్నారు.

కూలీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాం: కలెక్టర్

వలస కూలీలను మానవీయ కోణంలో చూడాలని ముఖ్యమంత్రి వెఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని కలెక్టర్ గంధం చంద్రుడు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు వలస కూలీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టమని చెప్పారు. వలస కూలీలకు భోజనం, మంచినీరు అందిస్తున్నామని. ఇక ప్రభుత్వ ఖర్చులతోనే వలస కార్మికులను తమ సొంత ఊళ్లకు తరలిస్తున్నామని వెల్లడించారు. అనంతపురం-ఉత్తరప్రదేశ్, అనంతపురం-బీహార్‌కు వెళ్లే వలస కూలీల కోసం శ్రామిక రైళ్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపార్లు.

ఇస్రోను తాకిన కోయంబేడు?

నెల్లూరు,మే18(ఆర్ఎన్ఎ): కోయంబేడు కరోనా లింక్‌లు కలవరం సృష్టిస్తున్నాయి. అటు తమిళనాడు, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో క్రమంగా కరోన కేసులు కోయంబేడు లింక్‌ల కారణంగా పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా 'భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో)' లో కూడా కరోనా కలకలం రేగింది. సూళ్లూరుపేటలో కోయంబేడు లింక్ లు ఎక్కువగా ఉంటున్నాయి. తమిళనాడుకు చేరువలో ఉన్న ఈ ప్రాంతంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 39 కి చేరుకుంది. ఇప్పుడు ఈ సెగ ఇస్రోను కూడా తాకింది. కోవిడ్ కేసులు మటుమాయమయ్యేవరకు తాము జనరల్ డ్యూటీలు చేయలేమని షార్ ఉద్యోగులు అధికారులకు ఖరాఖండిగా చెబుతుండడం గమనార్హం. కొందరు ఉద్యోగులైతే... ఇదే క్రమంలో సంస్థ రెండవ గేటు వద్ద ధర్నాకు దిగారు కూడా. ఈ క్రమంలో... ఉన్నతాధికారులు గత్యంతరం లేని పరిస్థితుల్లో... ఉద్యోగుల డిమాండ్‌ను ఆమోదించినట్లు సమాచారం.

కర్నాటకలో ఆర్టీసీ బస్సులకు అనుమతి

అధికారికంగా వెల్లడించిన సిఎం యెడ్యూరప్ప

బెంగళూరు,మే18(ఆర్ఎన్ఎ): కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సుల రవాణాకు అనుమతి ఇచ్చింది. బస్సులను ఎప్పటికప్పుడు శానిటైజ్ చేయనున్నారు. ఈ విషయాన్ని కర్ణాటక సీఎం యెడియూరప్ప అధికారికంగా ప్రకటించారు. కంటైన్‌మెంట్ జోన్లలో లాక్‌డౌన్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తామన్నారు. ఇతర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు అనుమతించబడుతాయన్నారు. ఆదివారం రోజు రాష్ట్రం మొత్తం లాక్‌డౌన్ అమల్లో ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. హోం క్వారంటైన్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. అన్ని దుకాణాలు తెరుచుకుంటాయని సీఎం చెప్పారు. రాష్ట్ర పరిధిలో అన్ని రైళ్లు నడుస్తాయని సీఎం యెడియూరప్ప పేర్కొన్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరస్పర అంగీకారంతో వాహనాలు, బస్సులు తదితర ప్రజారవాణాకు కేంద్రం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. అంతర్‌రాష్ట్ర బస్సు సర్వీసులు, వాహనాల్ని నడిపే అంశంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలనే తుది నిర్ణయమని కేంద్రం ప్రకటించింది.

రామ్‌లీలా మైదానంలో రిజిస్ట్రేషన్లు

భారీగా తరలివచ్చిన వలసకూలీలు

లక్నో,మే18(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ రామ్‌లీలా మైదానం వలస కార్మికులతో కిక్కిరిసిపోయింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు శామిక్ ప్రత్యేక రైళ్లు రేపటి నుంచి వెళ్లనున్నాయి. దీనికోసం ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌ను రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసింది. దీంతో తమ పేర్లు నమోదు చేసుకోవడానికి వేలాది వలస కార్మికులు రామ్‌లీలా మైదానాని చేరుకున్నారు. రాష్ట్రంలో వలస కార్మికులు ఎట్టి పరిస్తితుల్లో కాలినడకన గానీ, సైకిళ్లు, అనుమతి లేని వాహనాలపై వెళ్లడానికి అనుమంతించ కూడదని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ అదికారులను ఆదేశించారు. దీంతో వలస కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నది. అదేవిధంగా శ్రామిక్ ప్రత్యేక రైళ్లను కూడా అధికసంఖ్యలో నడపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మంచిర్యాల జిల్లాలో ఏడుగురికి కరోనా పాజిటివ్



మంచిర్యాల,మే 18 : కరోనా వైరస్ మంచిర్యాల జిల్లాను కలవర పెడుతోంది. ముంబయి నుంచి సొంతూర్లకు తిరిగి వచ్చిన ఏడుగురు వ్యక్తులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు జిల్లా కొవిడ్-19 నోడల్ ఆఫీసర్ బాలాజీ మీడియాకు వెల్లడించారు. కరోనా వైరస్ సోకిన వారిలో దండెపల్లి, జన్నారం, లక్సెట్టిపేట, బెల్లంపల్లికి చెందిన వారున్నారు. వీరందరిని గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు అధికారులు. కొద్ది రోజుల క్రితమే వీరు ముంబయి నుంచి సొంతూర్లకు తిరిగొచ్చినట్లు అధికారులు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మొత్తం 18 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 17 మంది వలస కార్మికులే.

మధిరలో తొలి పాజిటివ్ కేసు

అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం

ఖమ్మం,మే18(ఆర్ఎన్ఎ): జిల్లా మధిర మండలంలో తొలి కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. మహదేవపురం గ్రామానికి చెందిన 17 మంది ఈ నెల 14న మహారాష్ట్ర నుంచి వచ్చారు. వారిలో ఏడుగురికి అనారోగ్యంగా ఉండడంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రక్తనమూనాలు సేకరించి పరీక్షలకు పంపారు. వారిలో ఒకరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతి తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో జాగ్రత్త చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులంతా గ్రామంలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత గ్రామంలోని క్వారంటైన్‌లో ఉన్నవారిని కలిసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డాక్టర్ సుధాకర్‌పై ప్రభుత్వ దాడి

మాలమహానాడు ఆగ్రహం

గుంటూరు,మే18(ఆర్ఎన్ఎ): విశాఖకు చెందిన డాక్టర్ సుధాకర్‌పై ప్రభుత్వ దాడిపై మాల మహానాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డాక్టర్ సుధాకర్‌ను దుస్తులు తొలగించి, పోలీసులు దాడి చేయడం ప్రభుత్వ దాడిగా గుర్తించాలన్నారు. మాస్కులు, కిట్లు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు కక్ష కట్టి ప్రభుత్వం దాడి చేయించిందన్నారు. మాలలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోక పోతే స్థానిక ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెబుతామని మాలమహానాడు వెల్లడించింది. డాక్టర్ సుధాకర్‌పై సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి, దాడిచేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోదా జాన్ పాల్ డిమాండ్ చేశారు.

పరిశ్రమల్లో జాగ్రత్తలపై మంత్రి హరీష్ రావు సమీక్ష

సంగారెడ్డి, మే18(నేటినిజం ప్రతినిది): కలెక్టరేట్ కార్యాలయంలో పారిశ్రామిక యాజమాన్యాలతో ఆర్థిక మంత్రి హరీశ్ రావు సమావేశం నిర్వహించారు. అనుమతించిన పరిశ్రమలు ప్రారంభించేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి సమీక్ష జరిపారు. కరోనా నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు మంత్రి. సమీక్షలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పరిశ్రమల శాఖ, పొల్యూషన్, బాయిలర్స్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ పాత పద్ధతిలో పరిశ్రమలు నడపుతామంటే కుదరదన్నారు. కరోనా జాగ్రత్తలు తీసుకోకపోతే కార్మికుల మధ్య వైరస్ వేగంగా విస్తరిస్తుంది అన్నారు. వైరస్ బారిన పడకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. షిఫ్టు పద్ధతిలో కార్మికులతో పని చేయించాలని, భౌతిక దూరం పాటిస్తూ కార్మికులు విధుల్లో పాల్గొనేలా చూడాలన్నారు మంత్రి హరీష్. కార్మికులకు మాస్క్‌లు, శానిటైజర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.

కరోనా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్మికుల్లో ఒక్కరికి కరోనా సోకినా ఆ పరిశ్రమలో ప్రొడక్షన్ ఆగిపోతుందని గుర్తుచేశారు మంత్రి. దీంతో పరిశ్రమను మూయాల్సి వస్తుందని హెచ్చరించారు. పరిశ్రమల్లో పని చేసే కార్మికులను తరలించే బస్సుల్లో 50 మందిని తీసుకెళ్తున్నారని, సీట్‌కు ఇద్దరే ఉండాలన్నారు. వైజాగ్‌లో గ్యాస్ లీక్ ప్రమాదం తర్వాత అప్రమత్తంగా ఉండాలని ఆరోజే కలెక్టర్ ను ఆదేశించామని, చాలా రోజులు పరిశ్రమలు మూతపడటం వల్ల కెమికల్ రియాక్షన్ జరుగుతుందని, ఇలాంటివి జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. బాయిలర్స్ నిర్వహణ, ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ కంట్రోల్ వంటి విషయాల్లో అధికారులు, పరిశ్రమ యజమానులు ఒకటికి రెండుసార్లు చెక్ చేసిన తర్వాతే ప్రారంభించాలన్నారు. వైజాగ్ ఘటన తర్వాత సంగారెడ్డి పరిశ్రమలలో ప్రమాదాలు జరిగి ముగ్గురు చనిపోయారన్నారు.

ఏడాదిలో సగటున 25 నుంచి 30 మంది చనిపోతున్నారని, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, బాయిలర్ డిపార్ట్మెంట్, పొల్యూషన్ అధికారులు సరిగా పని చేస్తే ఇలాంటి ప్రమాదాలు ఎందుకు జరుగుతాయన్నారు. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ అయినా కార్మికులు, ప్రజల ఆరోగ్యం మాకు ముఖ్యం అన్నారు మంత్రి. ఫ్యాక్టరీలు ఉన్న చోట ప్రజలు ఫిర్యాదు చేసేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యావరణ నిబంధనలు తప్పకుండా పాటించాలని, కరోనా నేపథ్యంలో కలెక్టర్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూం పని చేస్తుందని, పరిశ్రమ యాజమాన్యాలకు సమన్వయలుంటే 08455-272525 నెంబరుకు ఫోన్ చేయండన్నారు. ఫ్యాక్టరీలలో ఒక్క ప్రమాదం జరగకూడదని గట్టిగా చెప్పారు మంత్రి.

పోతిరెడ్డిపాడులో ఉల్లంఘనలు లేవు

కేటాయించిన నీటినే సీమకు తరలిస్తున్నాం

ఎపి జలవనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్

అమరావతి,మే18(ఆర్ఎన్ఎ): ఎపికి కేటాయించిన జలాలను మాత్రమే వాడుకునేలా పోతిరెడ్డి పాడును విస్తరిస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఎక్కడా ఎపి సర్కార్ ఉల్లంఘనలకు పాల్పడలేదన్నారు. దీనిపై కొందరు అనవసర వివాదం లేవనెత్తడం సరికాదన్నారు. తమకు కేటాయించిన నీటినే వాడుకుంటామని అన్నారు. ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవన్నారు. కర్ణాటక సర్కార్ ఆల్మట్టి డ్యాం ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచడంవల్ల అదనంగా 130 టీఎంసీలను నిల్వ చేసుకోగలుగుతుంది. దీనివల్ల కృష్ణా వరద ప్రవాహం జూరాలకు ఆలస్యంగా చేరుతుంది. వరద ప్రవాహం శ్రీశైలానికి చేరక ముందే జూరాల ప్రాజెక్టు కాలువ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ఎత్తిపోతల ద్వారా తెలంగాణ సర్కార్ నీటిని తరలిస్తుంది. రుతుపవనాల గమనంలో వచ్చిన మార్పుల వల్ల నదీ పరీవాహక ప్రాంతంలో వర్షపాతం ఏకరీతిగా కురవకపోవడం వల్ల కృష్ణా నదికి వరద రోజులు తగ్గాయి. వరద వచ్చిన రోజుల్లో గరిష్ఠంగా ఉంటోందని అభిప్రాయపడ్డారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాల తాగు, సాగునీటి ఇబ్బందులను అధిగమించడం కోసం ఏపీ సర్కార్ కొత్తగా చేపట్టిన ప్రాజెక్టుపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ తెలంగాణ ప్రభుత్వం బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ సర్కార్ లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేసేలా కృష్ణా బోర్డుకు నివేదిక ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. కృష్ణా నదీ జలాల్లో ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 811 టీఎంసీల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 512.. తెలంగాణ రాష్ట్ర వాటా 299 టీఎంసీలు..

మా రాష్ట్రానికి హక్కుగా ఉన్న జలాలను వాడుకుంటే తప్పేంటని మంత్రి అనిల్ అన్నారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు ఇదే వివరిస్తామని అన్నారు. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు. జలాశయంలో 881 అడుగుల స్థాయిలో నీటి మట్టం ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ప్రస్తుత పూర్తిసామర్థ్యం మేరకు 44వేల క్యూసెక్కులను శ్రీశైలం కుడిగట్టు కాలువ ,తెలుగుగంగ ప్రాజెక్టు, గాలేరు-నగరి సుజల స్రవంతి పథకంనకు తరలించవచ్చు. కృష్ణా నదికి వరద రోజులు తగ్గిన నేపథ్యంలో శ్రీశైలంలో 881 అడుగుల స్థాయి లో నీటి మట్టం ఏడాదికి పది రోజులకు మించి ఉండదు. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 854 అడుగులు ఉంటే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కాలువలోకి ఏడు వేల క్యూసెక్కులు మాత్రమే చేరతాయి. నీటి మట్టం 841 అడుగులకు చేరితే పీహెచ్‌పీ ద్వారా చుక్క నీరు కూడా కాలువకు చేరదు. కానీ, శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం 834 అడుగుల నుంచే ఎడమగట్టు కేంద్రం నుంచి తెలంగాణ సర్కార్ విద్యుదుత్పత్తి చేపడుతోంది. కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల ద్వారా 800 అడుగుల నుంచి.. ఎస్సెల్బీసీ ద్వారా 824 అడుగుల నుంచే తెలంగాణ సర్కార్ నీటిని తరలిస్తోంది. పర్యవసానంగా జలాశయంలో నీటి మట్టం రోజురోజుకూ తగ్గిపోతుంది. తెలంగాణ 800 అడుగుల నుంచి నీటిని తరలిస్తున్న నేపథ్యంలో.. రాయలసీమ, నెల్లూరు జిల్లాలో తాగు, సాగునీటి ఇబ్బందులను అధిగమించడానికే శ్రీశైలం జలాశయంలో 800 అడుగులనుంచి పీహెచ్‌పీకి దిగువన ఎస్సార్బీసీలోకి రోజుకు మూడు టీఎంసీలను ఎత్తిపోసే సామర్థ్యంతో ఎత్తిపోతల పథకాన్ని తాము చేపడితే తప్పేంటని బోర్డుకు వివరించాలని నిర్ణయించామన్నారు. కృష్ణా బోర్డు కేటాయించిన నీటిని మాత్రమే ఈ ఎత్తిపోతల ద్వారా తరలిస్తామని.. అంతకంటే చుక్క నీటిని కూడా తరలించబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండగా.. కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేస్తూనే ప్రకాశం బ్యారేజీ ద్వారా 801 టీఎంసీలను సముద్రంలోకి విడుదల చేశారు. కృష్ణా నదికి నాలుగేళ్లలో ఒకసారి ఈ స్థాయిలో వరద వస్తుంది. శ్రీశైలంలో నీటి మట్టం 881 అడుగుల స్థాయిలో ఉన్నప్పుడు పీహెచ్‌పీ ద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు 44 వేల క్యూసెక్కులే రాయల సీమ, నెల్లూరు జిల్లాలకు తరలించ వచ్చు. కానీ.. ఆ స్థాయిలో నీటి మట్టం ఏడాదికి పది రోజులు కూడా ఉండే అవకా శంలేదు. జలాశయంలో గరిష్ఠ స్థాయిలో నీటి మట్టం ఉన్నప్పుడు.. సముద్రంలో కలిసే ఆ వరద జలాలను ఒడిసి పట్టి.. దుర్భిక్ష రాయలసీమలో బంజరు భూములకు మళ్లించడానికే పీహెచ్‌పీ దిగువన కాలువల సామర్థ్యాన్ని 80 వేల క్యూసెక్కులకు పెంచే పనులు చేపటాలని నిర్ణయించామని మంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న కరోనా కేసులు

తాజాగా మరో 52 మందికి పాజిటివ్

కోయంబేడ్ మార్కెట్ లింకులతో కలకలం

అమరావతి,మే18(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ లో కరోనా కేసులు రోజురోజుకు విజృంభిస్తున్నాయి. తాజాగా మరో 52 మందికి కరోనా ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం తాజాగా 9713 శాంపిల్స్‌ని టెస్ట్ చెయ్యగా ఈ విషయం వెల్లడయ్యింది. ఆదివారం 25 కేసులు మాత్రమే నమోదు కావడం అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే ఒక్కరోజులోనే రెట్టింపు కావడం గమనార్హం. మొత్తం కరోనా కేసుల సంఖ్య 2282కి చేరింది. ఐతే... వీటిలో 1527 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు. మృతుల సంఖ్య 50గా ఉంది. కాబట్టి... ఇప్పుడు యాక్టివ్ కేసుల సంఖ్య 705గా ఉంది. ఈ 705 మందీ కోలుకునేలా చెయ్యగలిగితే... అదో విజయమే అనుకోవచ్చు.రోజూ కొత్తగా వస్తున్న కేసులు తలనొప్పి తెప్పిస్తున్నాయి. తగ్గుతుందిలే అనుకునేలోపు మళ్లీ నెంబర్ పెరిగిపోతోంది. కొత్తగా నమోదైన కేసుల్లో తమిళనాడు కోయంబేడు మార్కెట్ లింకులున్నవి 19 ఉన్నాయి. వాటిల్లోనైతే సమాచారం. ఒక్క చిత్తూరు జిల్లాలోనే చిత్తూరులో 12 ఉండగా, నెల్లూరులో 7 ఉన్నాయి. మొన్నటి వరకూ మర్కజ్ కేసులు ఆంధ్రా, తమిళనాడును వణికిస్తే, తాజాగా మొత్తం 19 మందికి కోయంబేడుతో కోయంబేడు మార్కెట్ కేంద్రంగా నమోదవుతున్న కేసులు రెండు తెలుగు రాష్ట్రాలకూ కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా ఎపిలోని పలు జిల్లాల్లో కేసులకు కోయంబేడుతో సంబంధాలు బయటపడుతున్నాయి. తమిళనాడులో మొత్తం 10,108 కేసులు ఉండగా, చెన్నరులో 5,947 ఉన్నాయి. వీటిలో దాదాపు మూడు వేలకుపైగా కోయంబేడు మార్కెట్ ద్వారా వచ్చినవే. ఒక ఐపిఎస్ స్థాయి అధికారితో పాటు 250 మంది వరకు పోలీసులకు అక్కడి నుండి వైరస్ సోకింది. ఈ నేపథ్యంలో మన రాష్ట్రం నుంచి కోయంబేడు వెళ్లి వచ్చిన వందలాది మంది రైతులు, వ్యాపారులు ఆందోళనతోంది చెందుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ తమిళనాడు కోయంబేడు మార్కెట్ 263 కేసులకు కోయంబేడు మూలాలున లింకులున్నవి 19 ఉన్నాయి. వాటిల్లోనైతే సమాచారం. ఒక్క చిత్తూరు జిల్లాలోనే చిత్తూరులో 12 ఉండగా, నెల్లూరులో 7 16 మండలాల్లో 92 కేసులు నమోదయ ఉన్నాయి. మొన్నటి వరకూ మర్కజ్ కేసులు ఆంధ్రా, తమిళనాడును వణికిస్తే, తాజాగా మొత్తం 19 మందికి కోయంబేడుతో సంబంధాలు ఉన్నాయి. ఇటీవల వరకూ చెన్నైకే పరిమితమైన కోయంబేడు ప్రభావం, గత 11 రోజులుగా ఆంధ్రాలోనూ చూపుతోంది. ఆసియాలోనే అతి పెద్ద మార్కెట్‌గా పేరుగాంచిన కోయంబేడు మార్కెట్లో 3,800 షాపులు ఉన్నాయి. 65 ఎకరాల్లో మార్కెట్ విస్తరించి ఉంది. పూలు, పండ్లు, కూరగాయలు, నిత్యావసర వస్తువుల క్రయవిక్రయాలు నిత్యం జరుగుతుంటాయి. పదివేల మంది ఈ మార్కెట్లో పని చేస్తున్నారు. ప్రతిరోజూ లక్షపైనే వ్యాపారులు, రైతులు వచ్చి వెళుతుంటారు. రద్దీ రోజుల్లో రెండు లక్షలపైనే వస్తారు. గత ఏప్రిల్ 14న తమిళ ఉగాది రోజు భారీగా జనం తరలి వచ్చారు. దీంతో, తమిళనాడు ప్రభుత్వం లాక్‌డౌన్ నిబంధనలను కఠినతరం చేస్తూ మార్కెట్ తెరిచే వేళలను కుదించింది. రద్దీ ఎక్కువై భౌతిక దూరం పాటించలేని పరిస్థితి నెలకొంది. దీంతో, అమ్మకందారులకు కరోనా వ్యాప్తి చెందడంతో అక్కడి ప్రభుత్వం ఉలిక్కిపడింది. మే 5 నుంచి మార్కెట్‌ను మూసేసింది. అక్కడ అమ్మకందారులు, కార్మికులతో కాంటాక్టు ఉన్న వారు 16 వేల మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ సంఖ్య సెకండరీ కారకాలతో కలిపి లక్ష దాటి ఉండవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆంధ్రాలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం నుంచి తమ పంటలను అమ్ముకోవడానికి నిత్యం ఈ మార్కెట్‌కు వెళ్లి వస్తుంటారు. అలా వెళ్లిన వారిలో చిత్తూరులో 535 మంది, నెల్లూరు 275, అనంతపురం 310, తూర్పుగోదావరి 65, ప్రకాశం 150, గుంటూరులో 80 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శ్రీకాకుళం, కడప, కర్నూలులోనూ కోయంబేడు రిటర్న్స్ ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. దాదాపు ఈ సంఖ్య నాలుగు వేలకు పైగానే ఉంటుందని అంచనా. వారం రోజుల క్రితం వరకూ పట్టణాలకే ఎక్కువగా పరిమితమైన కరోనా వైరస్... కోయంబేడు లావాదేవీలతో గ్రామాలకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది.

వలస కూలీలతో కిక్కిరిసిన రామ్‌లీలా మైదానం

లక్నో,మే 18: ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉన్న రామ్‌లీలా మైదానం వలస కార్మికులతో కిక్కిరిసిపోయింది.

రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు శామిక్ ప్రత్యేక రైళ్లు రేపటి నుంచి వెళ్లనున్నాయి. దీనికోసం ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌ను రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసింది. దీంతో తమ పేర్లు నమోదు చేసుకోవడానికి వేలాది వలస కార్మికులు రామ్‌లీలా మైదానాని చేరుకున్నారు.

రాష్ట్రంలో వలస కార్మికులు ఎట్టి పరిస్తితుల్లో కాలినడకన గానీ, సైకిళ్లు, అనుమతి లేని వాహనాలపై వెళ్లడానికి అనుమంతించ కూడదని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ అదికారులను ఆదేశించారు. దీంతో వలస కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నది. అదేవిధంగా శ్రామిక్ ప్రత్యేక రైళ్లను కూడా అధికసంఖ్యలో నడపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

విద్యుత్ బిల్లుల సకాలంలో చెల్లించాలి

ఆలస్యం అయినా కనెక్షన్లు తొలగించమన్న అధికారులు

నల్లగొండ,మే18(ఆర్ఎన్ఎ): కరోనా కారణంగా ఏప్రిల్ నెలకు సంబంధించిన విద్యుత్ శాఖ మీటర్ రీడింగ్ తీయలేదు. 2019 ఏప్రిల్ మాసంలో చెల్లించిన బిల్లులను చెల్లించాలని కోరింది. బిల్లులు చెల్లించకపోయినా విద్యుత్ కనెక్షన్ మాత్రం తొలగించమని స్పష్టం చేసింది. లాక్‌డౌన్ ముగిశాక మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన రీడింగ్‌లు తీసి ఏనెలకు ఆ నెల విద్యుత్ బిల్లును విభజించి ఇస్తామని చెప్పింది. తర్వాత వినియోగదారులకు ఆయా నెలల్లో వాడుకున్న విద్యుత్‌కు సంబంధించి మాత్రమే బిల్లు వస్తుందని పేర్కొంది. అయినా వినియోగదారులు మాత్రం బిల్లుల చెల్లింపునకు సుముఖత చూపడంలేదు. రూ.21 కోట్లకు ఇప్పటి వరకు రూ.3 కోట్ల 36 లక్షలు మాత్రమే వసూలైంది. ఈ నెల 22 వరకు మాత్రమే బిల్లుల చెల్లింపునకు గడువు ఉంది. కేవలం ఐదు రోజుల్లో మిగిలిన రూ.17 కోట్ల పైచిలుకు బిల్లులను చెల్లించడం సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ శాఖకు ఈ నెల కూడా కరోనా దెబ్బ తప్పలేదు. ఈ నెలలోనూ పాత బిల్లులే చెల్లించాలని ఆ శాఖ అధికారులు వినియోగదారులను కోరుతున్నారు. లాక్‌డౌన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖ రెండు నెలలుగా మీటర్ రీడింగ్ తీయడంలేదు. గత నెల మాదిరిగానే ఈ నెలలోనూ 2019 ఏప్రిల్‌లో వచ్చిన బిల్లులే చెల్లించాలని కోరుతున్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా 6 లక్షల14 వేల వివిధ కేటగిరీల కనెక్షన్లు ఉండగా.. వాటి ద్వారా ప్రతి నెలా సుమారు రూ.21 కోట్ల విద్యుత్ బిల్లులు రావాల్సి ఉండగా.. గత నెలలో కేవలం రూ.9 కోట్ల వరకు వినియోగదారులు చెల్లించారు. ఈ నెలలో రూ.3.36 కోట్లు మాత్రమే వసూలైంది. విద్యుత్ వినియోగదారులు వాడుకున్న విద్యుత్‌కు సంబంధించి బిల్లులు చెల్లించాలి. కరోనా కష్టకాలంలో కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ సంస్థ 24 గంటల విద్యుత్ అందించింది. బిల్లులు చెల్లించకపోతే సంస్థకు ఇబ్బందులు ఎదురవుతాయి. బిల్లుల విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదు. సంస్థ ఒక్క రూపాయకూ డా ఎక్కువ తీసుకోదు. ఎక్కువ చెల్లించినా తరువాత నెల బిల్లులో సరిచేస్తాం. వినయోగదారులు అంతా బిల్లులు చెల్లించాలని అధికారులు సూచించారు.

వలస కూలీలపై రాజకీయాలు వద్దు: యూపీ సీఎం యోగి

లక్నో, మే 18: వలస కార్మికుల తరలింపు అంశంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలపై యూపీ సీఎం య

కేసీఆర్, కొప్పుల చిత్రపటానికి పుష్పాభిషేకం

జగిత్యాల/పెద్దపల్లి, మే 18: ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో వ్యవసాయ పంటలకు నీరందించే కాలువలను నూటికి నూరుశాతం పునరుద్ధరించే ఉద్దేశ్యంతో ధర్మపురి నియోజకవర్గంలో జలహితం కార్యక్రమాన్ని జగిత్యాల, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ లతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కేసిఆర్, కొప్పుల చిత్రపటాలకు పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే చెత్త చెదారం, పిచ్చి మొక్కలు,ంళ్ళను శ్రమదానంతో తొలగించం ముఖ్య ఉద్దేశం. ఎస్ఆర్ఎస్పీ మెయిన్, సబ్ కాలువల స్థితిగతులు, అవసరమైన మరమ్మత్తుల గుర్తింపులు, ప్రతిపాదనలు చేయనున్నారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలోనీ ప్రతీ కాలువలో సాగునీరు వృధా కాకుండా పారకం జరిగేలా శ్రద్ధ వహించే ఆశయంతో రూపొందించడం జరిగింది ఈ కార్యక్రమం.

యూరేనియం తవ్వకాలకు అనుమతులపై ఆగ్రహం: వీహెచ్

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): కరోనా కాలంలోనూ యురేనియం సర్వేకు జీవో ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీహెచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యురేనియం తవ్వకాలతో కృష్ణా నది ప్రాంతం కలుషితమవుతోందన్నారు. కరోనా కంటే యురేనియం డేంజర్ అని వీహెచ్ పేర్కన్నారు. యురేనియం తవ్వకాలను అడ్డుకోవడంలో జగన్, కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. యురేనియం తవ్వకాలపై ఇరు రాష్ట్రాల్లోని విపక్ష పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. పోతిరెడ్డిపాడు విషయంలో ఇద్దరు సీఎంల మధ్య రహస్య ఒప్పందం జరిగిందని వీహెచ్ పేర్కొన్నారు.

కోట్లాది మంది పేదలు, వలస కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు, మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాల పెంపుదలకు ఆర్థికమంత్రి ప్రకటన దోహదపడుతుంది : హోంమంత్రి.

హైదరాబాద్, మే 18ఈ రోజు ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ ల పై కేంద్ర దేశీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అమిత్ షా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీకీ, ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కీ, కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ, "ఈ రోజు మోడీ ప్రభుత్వం చేసిన ప్రకటనలు ఆత్మ నిర్భర్ భారత్ ఆలోచనను ముందుకు తీసుకువెళ్తాయి. ఈ చర్యలు ఆరోగ్యం, విద్య మరియు వ్యాపార రంగాలకు చేయూతగా ఉంటాయి. ఈ ప్యాకేజీ కోటి మంది పేదలకు ఉపాధి కల్పిస్తుంది." అని అన్నారు.

గ్రామీణ భారతానికి కేటాయింపులపై ఆయన మాట్లాడుతూ, " ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద మోడీ ప్రభుత్వం చేసిన 40,000 కోట్ల రూపాయల అదనపు కేటాయింపు పేదలకు, వలస కూలీలకు ఉపాధి కల్పన తో పాటు జీవనోపాధి ఆస్తులను కల్పించడానికి కూడా సహాయ పడతాయి." అని పేర్కొన్నారు. ఇది మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, మౌలిక సదుపాయాలను బాగా పెంచుతుందని ఆయన అన్నారు.

కోవిడ్-19 ను నిర్వహించడంలో ప్రధానమంత్రి మోడీ నాయకత్వం అనేక అభివృద్ధి చెందిన దేశాలను అధిగమించిందని హోంమంత్రి ప్రశంసించారు. భారతదేశ ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడం, పునరుద్ధరించడం ద్వారా భవిష్యత్తులో భారతదేశాన్ని ఇటువంటి మహమ్మారికి సిద్ధం చేయాలని ప్రధాన మంత్రి సంకల్పించారు. ప్రతి జిల్లాలో అంటువ్యాధుల నివారణ ఆసుపత్రుల బ్లాక్‌లను ఏర్పాటు చేయడం, ల్యాబ్ నెట్ వర్క్ తో పాటు నిఘాను బలోపేతం చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం మొదలైన వాటికోసం భారతదేశ ఆరోగ్య వ్యయాన్ని పెంచాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దూరదృష్టి వైద్య రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకువెళుతుందని, నేను ఖచ్చితంగా విశ్వసిస్తున్నాను. " అని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పాలసీ పునరుద్ధరణ, ఐ.బి.సి. సంబంధిత చర్యల ద్వారా సులభతరం వ్యాపారాన్ని మరింత మెరుగుపరచడం, కంపెనీ చట్టంలో మార్పులు, వంటి నిర్ణయాలు, భారతదేశాన్ని స్వావలంబన దిశగా తీసుకువెళ్ళడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ భవిష్యత్ ఆలోచనలను, నిబద్ధతను ప్రతిబింబిస్తాయని, ఆయన అన్నారు

రాష్ట్రాల రుణ పరిమితిని పెంచాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించిందనీ, తద్వారా రాష్ట్రాలకు రూ. 4.28 లక్షల కోట్ల రూపాయల మేర అదనపు వనరులను సమకూరుతాయనీ, హోంమంత్రి చెప్పారు. రాష్ట్రాలకు ఇప్పటికీ అందజేసిన ఇతర నిధుల గురించి ఆయన మాట్లాడుతూ, పన్నుల పంపిణీ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలో రూ.46,038 కోట్లు ఇచ్చిందనీ, రెవెన్యూ లోటు గ్రాంటు రూ.12,390 కోట్లు, రూ.11,000 కోట్లు మేర ఎన్.డి.ఆర్.ఎఫ్. నిధులు ఇచ్చినట్లు వివరించారు.

గ్రామరక్షకదళాలను అప్రమత్తం చేస్తున్న పోలీసులు

రక్షణచర్యల్లో తాముసైతం అంటూ స్వచ్ఛందంగా ముందుకువస్తున్న ప్రజలు

ప్రజలకు సేవచేసే అవకాశాలు లభించడం అదృష్టంగా భావించాలి

కరీంనగర్, మే 18 (నేటినిజం ప్రతినిధి):ప్రస్తుత ఎండాకాలంలో దోపిడి,దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందనే ప్రమాదాన్ని ముందేపసిగట్టిన పోలీసులు కరీంనగర్ పోలీస్ కమీషనర్ వివి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కమీషనరేట్‌వ్యాప్తంగా గ్రామరక్షక దళాలను అప్రమత్తం చేస్తున్నారు. గతంలో ఈ గ్రామరక్షక దళాల్లో పనిచేసిన వారికి వయోభారం పెరగడంతో వారిని తప్పించి, యువతను చేర్చుకునేందుకు గ్రామగ్రామాన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామరక్షకదళాల ఏర్పాటుతో గతంలో సత్ఫలితాలను సాధించిన పోలీసులు, అదేస్ఫూర్తితో ముందుకుసాగుతున్నారు.

అప్రమత్తంగా ఉంటే ఎలాంటి సంఘటనలు జరుగవు

కమీషనరేట్ వ్యాప్తంగా అనేకగ్రామాల్లో ప్రజలు వేసవి తీవ్రతప్రభావంతో ఉక్కపోత భరించలేక చాలామంది తమకుటుంబాలతో కలిసి ఆరుబయట, డాబాలపై పడుకోవడంలాంటివి చేస్తుంటారు. ఇదే అదునుగా భావించి దోపిడి,దొంగతనాలకు పాల్పడిన సంఘటనలు గతంలో అనేకంగా జరిగాయి. సామాజిక చైతన్యంకోసం ఎన్నో విజయవంతమైన ఉద్యమాలకు ఊపిరిలూదిన కరీంనగర్‌జిల్లా పల్లెప్రజలు, పోలీసులు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాకు ప్రభావితమై తమగ్రామాల రక్షణకోసం గ్రామరక్షకదళాల్లో పనిచేసేందుకు స్వచ్ఛందంగా ముందుకువస్తున్నారు. దోపిడి,దొంగతనాలను అరికట్టేందుకు "తాముసైతం...."అంటూ గ్రామరక్షకదళాలు ఏర్పాటు చేసుకుని రాత్రిపూట గస్తీతిరుగుతూ ఈ ఉద్యమాన్ని సఫలీకృతం చేసేందుకు నడుంబిగించారు.

గ్రామరక్షకదళాలతో దోపిడీ,దొంగతనాల నియంత్రణ, సమాజసేవలో వ్యసనాలకు దూరంగా యువత

ఆధునికసాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో వివిధరకాల నేరాల ఛేదనలో సఫలీకృతమవుతున్న పోలీసుకు గ్రామరక్షకదళాల సంచారం, వారందిస్తున్న సమాచారంతో ప్రత్యేకనిఘాను కొనసాగిస్తూ దోపిడి,దొంగతనాల నియంత్రణకు పగడ్బందీచర్యలను తీసుకుంటున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌గా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు వివిధ రకాల విభాగాల్లో దేశవ్యాప్తంగా గుర్తింపుపొంది రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా నిలిచిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. ప్రజల రక్షణ,భద్రతలో దేశవ్యాప్తంగా నాల్గవస్థానం, ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ ఆన్‌లైన్‌విధానంలో వినియోగంతో చొప్పదండి పోలీస్‌స్టేషన్ రాష్ట్రంలో ప్రథమ, దేశవ్యాప్తంగా 08వస్థానం, డ్రంక్‌అండ్‌డ్రైవ్, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న కరుడుగట్టిన నేరస్థులపై పిడియాక్టులను అమలుచేసి హైదరాబాద్ తర్వాత రెండవస్థానంలో ఇప్పటి వరకు నిలిచిన విషయం విదితమే. మరిన్ని విభాగాల్లో సైతం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేందుకు కరీంనగర్ పోలీసులు అతిసమీపంలో ఉన్నారు. అన్నివర్గాల ప్రజల సహకారం, టెక్నాలజీ వినియోగంతో సత్ఫలితాలను సాధిస్తూ దేశంమొత్తం కరీంనగర్ వైపు చూసేలా తమవంతు పాత్రకు నూటికినూరుశాతం అంకితభావంతో పనిచేస్తూ నేరాలనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో పోలీసులకు అందిస్తున్న సహకారం ఇలాఅనికూడా అభివర్ణించేందుకు పదాలకు సైతం దిక్కునరీలలోకూడా చిక్కకుండా ఉన్నాయి.

ఓపీ సముద్రసేతు రెండో దశ - 588 భారతీయులను మాల్దీవుల నుండి భారత్ కు తీసుకొచ్చిన ఐఎన్ఎస్ జలాశ్వ

హైదరాబాద్, మే 18:సముద్ర సేతు ఆపరేషన్ లో భాగంగా మోహరించిన ఐఎన్ఎస్ జలాశ్వ మాలె, మాల్దీవుల నుండి రెండో విడత ప్రయాణం పూర్తి చేసి భారతీయులను వెనక్కి తీసుకొచ్చింది. కొచ్చిన్ పోర్ట్ ట్రస్ట్ సముద్రికా క్రూయిస్ టెర్మినల్ వద్ద 70 మంది మహిళలు (06 గురు గర్భిణీలు), 21 మంది పిల్లలతో సహా 588 మంది భారతీయ పౌరులను ఓడ చేర్చింది.

ఐఎన్ఎస్ జలాశ్వ ఉదయం 11:30 గంటలకు కొచ్చిన్ పోర్ట్ ట్రస్ట్ వద్ద తీరాన్ని చేరుకున్న వెంటనే భారత నావికాదళం, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిపాలన, పోర్ట్ ట్రస్ట్ సిబ్బంది ఆహ్వానం పలికారు. కోవిడ్ స్క్రీనింగ్, ఇమ్మిగ్రేషన్ విధానాలను క్రమబద్ధీకరించడానికి పోర్ట్ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు, అలాగే స్థానిక యంత్రాంగం, తరలించిన భారతీయ పౌరులను క్వారంటైన్ కి సంబంధిత జిల్లాలకు / రాష్ట్రాలకు రవాణా చేయడానికి ఏర్పాట్లు చేశారు.

భారతీయ పౌరులను విదేశీ తీర మార్గం నుండి తిరిగి వచ్చేలా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మే 15 న ఐఎన్ఎస్ జలాశ్వ భారత పౌరులను మాలె వద్ద ప్రారంభించారు. ప్రతికూల వాతావరణం కారణంగా ఓడ బయలుదేరడం ఆలస్యం అయ్యింది, ఓడ మే 16 న మాలె నుండి బయలుదేరింది.

అరుణాచల్: లాక్‌డౌన్ మధ్యలో నిరసన ప్రదర్శన

ఐటానగర్, మే 18: అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల లోమ్‌డింగ్ పట్టణంలో సోమవారం లాక్‌డౌన్ పరిస్థితుల నడుమ నిరసన ప్రదర్శన జరిగింది. రెండు రోజుల క్రితం వాంచో తెగకు చెందిన ఓ వ్యక్తిని భారత సైన్యం గస్తీ దళం కాల్చిచంపింది. ఈ ఘటనకు నిరసనగా వాంచో మండలి ఈ ప్రదర్శనను నిర్వహించింది. ఈ శాంతియుత నిరసన ప్రదర్శన లోమ్‌డింగ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద ముగిసింది. మృతునికి న్యాయం చేయాలని, అతని కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వాంచో మండలి సభ్యులు ఆ కార్యాలయంలో విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ప్రదర్శన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగలేదని, లాక్‌డౌన్ నిబంధనల మేరకే ప్రదర్శన జరిగిందని డిప్యూటీ కమిషర్ చేస్తా యాదవ్ చెప్పారు. విజ్ఞాపన పత్రాన్ని తగిన చర్య నిమిత్తం సంబంధిత అధికారికి పంపించామని తెలిపారు. పెళ్లిళ్లు, అంత్యక్రియలకు మినహా ఎక్కడా జనం గుమిగూడరాదని కేంద్ర హోంశాఖ నిబంధనలు అమలు చేస్తున్న సమయంలో ప్రత్యేక మినహాయింపుగా ఈ ప్రదర్శనను జిల్లా యంత్రాంగం అనుమతించింది. పుమావ్ గ్రామంలో శనివారం జరిగిన కాల్పుల ఘటనపై శాంతియుత నిరసన ర్యాలీ జరిపేందుకు ప్రజల నుంచి డిమాండ్ రావడంతో అనుమతి మంజూరు చేసినట్టు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం అంతకుముందు తెలిపింది. ప్రత్యేక మినహాయింపు కింద అనుమతి ఇచ్చామని, ఇక ముందు ఎలాంటి ర్యాలీలను అనుమతించబోమని స్పష్టం చేసింది. భారత సైన్యానికి చెందిన 19వ సిఖ్ రెజిమెంట్ నాగా మిలిటెంట్ల కోసం గాలింపు జరుపుతుండగా కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఆ కాల్పుల్లో నాగా అనుబంధ తెగ అయిన వాంచోకు చెందిన లమ్‌దాన్ లుఖామ్ (60) అనే వ్యక్తి మరణించాడు. ఇతర గ్రామస్థులకు, సైనిక సిబ్బందికి కూడా గాయాలయ్యాయని తెలిసింది. నాగా సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాల్యాండ్ - ఇసాక్ - ముయివా (ఎన్ఎస్‌సీఎన్-ఐఎం)కు చెందిన మిలిటెంట్లు గ్రామంలో ఉన్నట్టు సమాచారం అందడంతో గాలింపు చేపట్టామని శనివారం రాత్రి భారత సైన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. గ్రామస్థులను దూరం పోవాల్సిందిగా హెచ్చరిస్తూ ఎనిమిది సార్లు ఎదురుకాల్పులు జరిపినట్టు పేర్కొన్నది. గ్రమాస్థులు నిరసనకు దిగి రాళ్లు రువ్వడం మొదలుపెట్టారు. ఈలోగా మిలిటెంట్లు తప్పించుకున్నారని వివరించింది. ఆ గందరగోళంలో ఒకగ్రామస్థుడు చనిపోయాడని, పలువురికి గాయాలయ్యాయని సైన్యం తెలిపింది. అయితే స్థానికులు మాత్రం ముందురోజు జరిగిన గొడవకు ప్రతీకారంగానే సైన్యం దాడికి దిగిందని అంటున్నారు. సైన్యం చర్యను కండిస్తూ ఈశాన్య ప్రాంత విద్యార్థి సంఘం (నేసో) ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. లోమ్‌డింగ్ ప్రత్యేక సైనికాధికారాల చట్టం పరిధిలో ఉంది కనుక ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని అరుణాచల్ డీజీపీ ఆర్పీ ఉపాధ్యాయ చెప్పారు.

కరోనా హాట్‌స్పాట్స్ మినహా ఇతర ప్రాంతాల్లో బస్సులు

తిరువనంతపురం,ఛలో 18: నాలుగో విడత లాక్‌డౌన్ సందర్భంగా రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు కేరళ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఏకే శశిధరన్ ఒక ప్రకటన చేశారు. అయితే కరోనా హాట్‌స్పాట్స్ మినహా మిగిలిన ప్రాంతాల్లో బస్సు సర్వీసులు నడుపాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో మొత్తం 19 హాట్‌స్పాట్‌లు ఉన్నాయని, ఆ 19 హాట్‌స్పాట్స్ మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో లోకల్ బస్సులు నడుస్తాయన్నారు. అయితే అంతర్ జిల్లాల, అంతర్‌రాష్ట్ర బస్సు సర్వీసులపై మాత్రం ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుందని మంత్రి శశిధరన్ చెప్పారు.

వనపర్తి జిల్లాలో మూడు టన్నుల చేపలు మృతి

వనపర్తి, మే 18: జిల్లాలోని రాజనగరం గ్రామ పరిధిలో ఉన్న నల్లచెరువు, అమ్మచెరువులో వేల సంఖ్యలో చేపలు మృతి చెందాయి. నీటి కాలుష్యం కారణంగా ఆక్సిజన్ కొరతతో మూడు టన్నుల చేపలు మృతి చెందినట్లు మత్స్యకారులు తెలిపారు. గతేడాది ఆగస్టులో ఈ రెండు చెరువుల్లో 1.5 లక్షల చేప పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం వదిలింది. ఆ చేపలన్ని ఇప్పుడు చనిపోవడంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారు. వేల సంఖ్యలో చేపలు మృతి చెందడంతో మత్స్యకారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు.

ఆరవ విడత హరితహారాన్ని విజయవంతం చేయాలి

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): జూన్ 20 నుంచి ప్రారంభంకానున్న ఆరవ విడత హరితహారం కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో సమాయత్తం కావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గత అనుభవాలతో ఆచరణ సాధ్యమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అరణ్య భవన్‌లో ఆరవ విడత హరితహారం కార్యక్రమంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. గతంలో నాటిన మొక్కలు- వాటి సంరక్షణ, వేసవి కాలంలో మొక్కలను కాపాడుకోవడానికి తీసుకుంటున్న జాగ్రత్తలు, గ్రీన్ ÷-రెల్గ÷డే కార్యక్రమం, వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి సౌకర్యాలు, తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆరవ విడత తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో 3.59 కోట్ల మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచామన్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో నర్సరీలను ఏర్పాటు చేయాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాలమేరకు ఆయా శాఖల ఆధ్వర్యంలో మొక్కలు పెంచుతున్నారని తెలిపారు. మొత్తంగా 24.74 కోట్ల మొక్కలు సిద్ధంగా ఉంచామని వెల్లడించారు. అదేవిధంగా బీడీ ఆకుల సేకరణ త్వరితగతిన పూర్తి అయ్యేలా అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందరూ భాగస్వామ్యులై హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. అధికారులు శోభ తదితరులు పాల్గొన్నారు.



ఎల్జీ పాలిమర్స్ ఘటనలోనూ నాకు అదే గుర్తొచ్చింది

అమరావతి,ఛలో 18: ఎల్జీ పాలిమర్స్‌కు ఒక్క అనుమతి కూడా మేం అధికారంలోకి వచ్చాక ఇవ్వలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఎల్జీ పాలిమర్స్‌కు అనుమతి గాని, విస్తరణ గాని చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే జరిగాయని పేర్కొన్నారు.

'ఎల్జీ పాలిమర్స్ ఘటన చాలా బాధాకరం. ఇలాంటి ఘటనలు జరగకూడదు. ఘటన జరిగినప్పుడు ప్రభుత్వం ఎలా స్పందించాలో నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చెప్పాను. ఓఎన్జీసీ గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. ఘటన జరిగినప్పుడు కఠినంగా చర్యలు తీసుకుంటామని కంపెనీలకు హెచ్చరిక ఉండేలా ప్రభుత్వాలు స్పందించాలి. ఓఎన్జీసీ ఘటనలో బాధితులకు రూ.కోటి ఆర్థికసాయం ఇవ్వాలని కోరాను. ఎల్జీ పాలిమర్స్ ఘటనలోనూ నాకు అదే గుర్తొచ్చింది. అందుకే ఎక్కడా జరగని విధంగా ప్రభుత్వం వేగంగా స్పందించింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా మృతుల కుటుంబాలకు స్టైరిన్‌ను రెండు షిప్‌ల ద్వారా వెనక్కి పంపించామని' సీఎం చెప్పారు.

చెల్లని లేదా పని చేయని ఫ్యాస్ట్‌ట్యాగ్ కలిగి ఉన్న వాహనాల వారి నుంచి రెండు రెట్ల టోల్ ఫీజు వసూలు

హైదరాబాద్,మే 18: రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఈ నెల 15న, జీఎస్ఆర్ 298 -ఈ అనునోటిఫికేషన్‌ను జారీ చేసింది. జాతీయ రవాణా రుసుము (రేట్లు మరియు సేకరణల నిర్ధారణ) నిబంధనలు, 2008 లో సవరణకు గాను తాజా నోటిఫికేషన్ జారీ చేయబడింది. దీని ప్రకారంఫాస్ట్ ట్యాగ్ లేకుండా టోల్ ఫీజు ప్లాజాల యొక్క "ఫాస్ట్ ట్యాగ్ లేన్" లోకి ప్రవేశించే వాహనాల వారి నుంచి ఆ వర్గం వాహనాలకు నిర్దేశించిన రుసుముకు రెండు రెట్ల సమానమైన రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ సవరణకు ముందు వాహనానికి ఫాస్ట్ ట్యాగ్ లేకుండానే ప్రత్యేకమైన ఫాస్ట్‌టాగ్ లేన్‌లోకి ప్రవేశిస్తే ఆ వాహనందారు వినియోగదారు ఫీజు ప్లాజాలో దాదాపు రెండుమార్లు టోల్ ఫీజును చెల్లించాల్సి ఉండేది.

కర్ఫ్యూ అనే పదం మాకు నచ్చదు: బెంగాల్ సీఎం

కోల్‌కతా, మే 18: పశ్చిమబెంగాల్‌లో లాక్‌డౌన్‌ను మే 31 వరకు పొడిగిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తెలిపారు. అయితే, మేం లాక్‌డౌన్‌ను పొడిగిస్తున్నామే తప్ప కర్ఫ్యూ విధించడం లేదని, నిజానికి కర్ఫ్యూ అనే పదం తమకు నచ్చదని ఆమె చెప్పారు. కాగా, నాలుగో విడత లాక్‌డౌన్‌లో పలు ఆంక్షల నుంచి బెంగాల్ ప్రభుత్వం సడలింపులు ఇచ్చింది. తాజా మినహాయింపుల ప్రకారం.. 50 శాతం మంది సిబ్బందితో షాపింగ్ మాల్స్‌లో ఉన్న ప్రైవేటు కార్యాలయాలను ఆల్టర్‌నేట్ డేస్‌లో తెరుచుకోవచ్చు. హెయిర్ కటింగ్ సెలూన్‌లను పునఃప్రారంభించవచ్చు. అయితే సెలూన్‌లలోని పరికరాలను ప్రతి ఆరుగురు కస్టమర్లకు ఉపయోగించిన తర్వాత ఒకసారి డిస్‌ఇన్‌ఫెక్ట్ చేయాలి. కచ్చితమైన భౌతిక దూరం పాటిస్తూ హోటళ్లను తెరుచుకోవచ్చు. అదేవిధంగా అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులకు బెంగాల్ ప్రభుత్వం అనుమతించింది. ప్రేక్షకులు లేకుండా ఆటలు ఆడుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.